విశ్వసేన వాయిస్

ఆన్‌లైన్ ఈ-పేపర్ కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా..

మండలాల, నియోజక వర్గాల, జిల్లాల వారీగా

విలేకరులు కావలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి

9182978241



అను దినం - జనం వాయిస్

https://www.viswasenavoice.com

# విశ్వసేన వాయిస్

VISWASENA VOICE TELUGU DAILY

సంపుటి :1 | సంచిక : 50 | ఎడిటర్ : ఎం.రవీందర్ | శనివారం 13-04-2024 | పేజీలు : 3




## వివాదంలో వారణాసి పోలీసుల డ్రెస్ కోడ్..

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12,వారణాసి :**

వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయంలో అర్చకుల వేషధారణలో పోలీసులను నియమిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వివాదం రేపుతోంది. ఆలయంలో విధులు నిర్వర్తించే పోలీసులకు ప్రభుత్వం ఖాకీ దుస్తుల్లో కాకుండా ధోతీ, కుర్తాతో కూడిన సాంప్రదాయ వస్త్రధారణతో డ్రెస్ కోడ్‌ను ప్రకటించింది. దీనికి సంబంధించి వారణాసి పోలీస్ కమిషనర్ మోహిత్ అగర్వాల్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆలయంలో విధుల్లో ఉన్న పోలీసులు ధోతీ, కుర్తా, మెడలో రుద్రాక్ష మాలతో.. మహిళా పోలీసులు సల్వార్ కుర్తా ధరించారు. ఈ వ్యవహారంపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ స్పందిస్తూ.. 'పోలీసులను పూజారుల తరహాలో డ్రెస్ కోడ్ ధరించవచ్చని ఏ పోలీస్ మాన్యువల్‌లో ఉంది? ఇటువంటి ఉత్తర్వులు ఇచ్చిన వారిని తక్షణ సస్పెండ్ చేయాలని, దీన్ని భవిష్యత్తులో అవకాశంగా మార్చుకుని మోసాలకు పాల్పడితే, ప్రజలను దోపిడీ చేస్తే యూపీ ప్రభుత్వం సమాధానం ఇవ్వగలదా?' అని ప్రశ్నించారు. మరోవైపు సోషల్ మీడియాలో సైతం ఈ విషయంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## 24న సీఎం జగన్ నామినేషన్

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12,అమరావతి :**



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఆయన ఈ నెల 25వ తేదీన పులివెందులలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. సీఎం జగన్ ఏప్రిల్ 24వ తేదీన శ్రీకాకుళంలో మేమంత సిద్ధం బస్సు యాత్ర ముగించుకుని నేరుగా పులివెందులకు వెళ్లనున్నారు. నామినేషన్ దాఖలు చేసిన తర్వాత అక్కడ వైసీపీ నిర్వహించే బహిరంగలో జగన్ పాల్గొంటారు.అయితే, ఈ నెల 22వ తేదీన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తరఫున కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. ఇది ముందు జాగ్రత్త కోసమేనని సమాచారం. కాగా, వైఎస్ జగన్ గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎస్వీ సతీశ్ కుమార్ రెడ్డిపై 90 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అంతకు ముందు, 2014లోనూ సతీశ్ కుమార్ పై జగన్ గెలిచారు. ఈసారి పులివెందులలో సీఎం జగన్ కు ప్రత్యర్థిగా తెలుగు దేశం పార్టీ తరఫున బీటెక్ రవిందర్ రెడ్డి పోటీలో ఉన్నారు.

# పదేళ్లుగా... కాంగ్రెస్ డౌన్‌ఫాల్

- ఒక్కో రాష్ట్రంలో బలహీనపడుతూ
- పీక్ లెవల్‌లో కుమ్ములాటలు
- ఛత్తీస్‌గడ్‌లో నాలుగుసార్లు ఓటమి



**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12,ఢిల్లీ :**

వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితి ఇది.. స్వాతంత్రం తెచ్చిన పార్టీగా ప్రజల్లో గుర్తింపు.. అప్రతిహత విజయాలతో అధికారం.. ఎంతో శక్తివంతమైన పార్టీగా ఓ వెలుగు వెలిగిన కాంగ్రెస్ గత కొన్నేళ్లుగా పరాజయాలే కేరాఫ్ అడ్రస్‌గా పడిపోతోంది. 1985 నుంచి 2014 వరకు దేశ రాజకీయాల్లో తిరుగులేని ఆధిపత్యాన్ని చూపిస్తూ వచ్చిన ఆ పార్టీ ఆ తర్వాత భవిష్యత్‌పై క్లారిటీ లేకుండా గమ్యం లేని ప్రయాణం చేస్తోంది.

**ఒక్కసీటు కూడా పెరగలేదు**

దేశానికి స్వాతంత్రం వచ్చిన మొదట్లో.. 1951లో జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా 364 సీట్లు గెలిచి కేంద్రంలో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్. ఆ తర్వాత 1957 ఎన్నికల్లో 371 సీట్లు గెలుచుకుంది. 1984లో 415 సీట్లు వచ్చాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు కాంగ్రెస్ సీట్లు తగ్గుతూ వచ్చాయే తప్ప.. ఒక్కసీటు కూడా పెరగలేదు. ఇందిరాగాంధీ బతికి ఉన్నప్పుడు ఒంటరిగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. 1984 తర్వాత పట్టును కోల్పోతూ ప్రాంతీయ పార్టీలపై ఆధారపడుతూ వచ్చింది. 2014లో అయితే 44 ఎంపీ సీట్లే గెలుచుకుంది కాంగ్రెస్. 2019లో 52 సీట్లతో సరిపెట్టుకుంది. 1951లో 45శాతం ఉన్న కాంగ్రెస్ ఓటు షేర్.. 2019కి వచ్చేసరికి 19శాతానికి పడిపోయింది.

**ఒక్కో రాష్ట్రంలో బలహీనపడుతూ..**

ఎంపీ సీట్లు తగ్గడమే కాదు ఒక్కో రాష్ట్రంలో బలహీనపడుతూ వస్తోంది కాంగ్రెస్. మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీశ్‌గఢ్‌లో హస్తం పార్టీ బలంగా ఉండేది. లేటెస్టా ఈ మూడు రాష్ట్రాలను చేజార్చుకుంది. రాజస్థాన్‌లో 1972వరకు వరుసగా గెలుచుకుంటూ వచ్చింది. 1977 నుంచి కాంగ్రెస్, బీజేపీ మధ్య అధికార మార్పిడి జరుగుతుంది. 2018లో వందసీట్లతో పవర్‌లోకి వచ్చిన కాంగ్రెస్.. 2023 అసెంబ్లీ ఎన్నికలకు వచ్చే సరికి 70 సీట్లకే పరిమితం అయింది. రాజస్థాన్ కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలు, అవినీతి ఆరోపణలు పార్టీ బలహీనతకు కారణమయ్యాయి. అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మధ్య రాజకీయంగా పొసగకపోవడంతో పాటు జ్యోతిరాధిత్య సింధియా వంటి లీడర్లు బీజేపీలోకి పోవడం కాంగ్రెస్ బలహీనతకు కారణమయ్యాయి.

**పీక్ లెవల్‌లో కుమ్ములాటలు**

ఇక మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లోనూ కుమ్ములాటలు పీక్ లెవల్‌లో ఉన్నాయి. సీనియర్ నేత కమల్‌నాథ్, దిగ్విజయ్ సింగ్‌ది చెరోదారి. 1967 వరకు మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌దే అధికారం. ఆతర్వాత బీజేపీ, కాంగ్రెస్ మధ్య అధికార మార్పిడి జరుగుతూ వస్తోంది. 2003 నుంచి అయితే ఆ రాష్ట్రంలో హస్తం పార్టీ గ్రాఫ్ పడిపోతూ వస్తోంది. 230 సీట్లున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీలో గత ఎన్నికల్లో 66 సీట్లకే పరిమితం అయింది కాంగ్రెస్.

**ఛత్తీస్‌గడ్‌లో నాలుగుసార్లు ఓడి..**

ఛత్తీస్‌గడ్‌లో 2003 నుంచి ఇప్పటివరకు ఐదుసార్లు ఎన్నికలు జరిగితే నాలుగుసార్లు ఓడిపోయింది కాంగ్రెస్. 2018లో 68 సీట్లలో అధికారంలోకి వచ్చి 2023లో మాత్రం పవర్‌ను నిలబెట్టుకోలేకపోయింది. మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ క్రమంగా పట్టుకోల్పోతూ వచ్చింది. 1982లో మహారాష్ట్రలో 81 శాతంగా ఉన్న హస్తం పార్టీ ఓటు షేర్.. 2019కి వచ్చేసరికి 15 శాతానికి పడిపోయింది. శరద్‌పవార్ కాంగ్రెస్ నుంచి వీడిపోయిఎన్ సి పి పార్టీని ఏర్పాటు చేసిన తర్వాత కాంగ్రెస్ బలం తగ్గింది. ఇప్పుడు ఆ రాష్ట్రంలో శివసేన ఉద్దవ్, శరద్‌పవార్ ఎన్సీపీతో కలిసి సీట్ల పంపకాల్లో పోటీ చేస్తుంది కాంగ్రెస్.

**బెంగాల్‌లో ముగిసిన అధ్యాయం**

పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెస్ పరిస్థితి ముగిసిన అధ్యాయంగా మిగిలిపోయింది. కాంగ్రెస్ అధికారం కోల్పోయిన తర్వాత పశ్చిమ బెంగాల్ వామపక్షాల సొంతమైంది. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు అప్రతిహతంగా వాళ్లు బెంగాల్‌ను పాలించారు. నాయకుల్లో అవినీతి పెరిగిపోయి ప్రతిష్ట దిగజారిన పరిస్థితిలో మమతా బెనర్జీ కమ్యూనిస్టుల కంచుకోటను బద్దలు కొట్టారు. ఇక వెస్ట్ బెంగాల్‌లో కలిసి పోటీ చేస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టులు.. కేరళలో మాత్రం ఒంటరిగా పోటీ చేస్తున్నారు.

బీహార్‌లో 1990నుంచి కాంగ్రెస్‌ది ప్రతిపక్ష పాత్రే. అంతకముందు ఆ రాష్ట్రంలో ఐదుసార్లు అధికారం చేపట్టిన కాంగ్రెస్..ప్రాంతీయ పార్టీల ఎంట్రీ తర్వాత పట్టును కోల్పోతూ వచ్చింది. 1951లో 42శాతం ఉన్న కాంగ్రెస్ ఓటు షేర్.. 2020కి వచ్చేసరికి .

మిగతా 3లో

## ధాన్యం కొనుగోళ్లు, నీటి సరఫరా సమీక్షలో సీఎం రేవంత్ సీరియస్..

- తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు..
- తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాల పట్ల అప్రమత్తం

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, హైదరాబాద్:**



రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్సు రద్దు చేయాలని, కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్టో పెట్టాలని సీఎం ఆదేశించారు. సీఎంతో పాటు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై సమీక్షించారు.

కొన్ని చోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, అందుకే ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని ముఖ్యమంత్రి రైతులకు విజ్ఞప్తి చేశారు. నేరుగా కళ్లాల నుంచి వడ్లను మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని.. ఒకటి రెండు రోజులు ధాన్యాన్ని ఆరబెట్టి మంచి రేటు పొందాలని సీఎం సూచించారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వడ్ల దొంగతనం జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ఏ రోజుకారోజు రాష్ట్ర స్థాయి నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పలు జిల్లాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు. తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల టైమ్ కావటంతో కొన్ని చోట్ల రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని సీఎం ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు

మిగతా 2 లో

## హెచ్ఏఎల్‌కు రక్షణ శాఖ రూ. 65 వేల కోట్ల టెండర్

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12,ఢిల్లీ :**



హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్)కు కేంద్ర రక్షణ శాఖ సుమారు రూ. 65,000 కోట్ల ఖరీదైన టెండర్‌ను ఇచ్చింది. ఈ టెండర్ మేడ్-ఇన్-ఇండియా 97 ఎల్‌సీఏ మార్క్ 1ఏ ఫైటర్ విమానాల కోసం ఇచ్చింది. ఇది స్వదేశీ మిలటరీ హార్డ్‌వేర్ కోసం భారత ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిన అతిపెద్ద ఆర్డర్ కావడం గమనార్హం. టెండర్ జారీ చేసిన అనంతరం రక్షణ శాఖ తమ నిర్ణయాన్ని వెల్లడించేందుకు మూడు నెలల గడువు ఇచ్చింది. ఈ టెండర్‌ను హెచ్ఏఎల్ చేపడితే భారత వైమానిక దళంలోని మిగ్ 21, మిగ్23, మిగ్27 విమానాల స్థానంలో కొత్త ఫైటర్ విమానాలు భర్తీ కానున్నాయి.

## రాష్ట్రపతి పాలనకు కుట్రలు : మంత్రి అతిషి

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, ఢిల్లీ:**



ప్రభుత్వాన్ని కూల్చి దేశరాజధానిలో రాష్ట్రపతి పాలన తీసుకురావడానికి భారతీయ జనతా పార్టీ కుట్రలు చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మంత్రి అతిషి శుక్రవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రపతి పాలన 'చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం' అని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజలు అరవింద్ కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇచ్చారు, బీజేపీ చేస్తున్న ఈ కుట్రలు ఢిల్లీ ప్రజల ఆదేశానికి విరుద్ధంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ అధికారులు సమావేశాలకు హాజరు కావడం మానేశారని.. సీఎం ప్రైవేట్ సెక్రటరీ బిభవ్ కుమార్‌ని ఉద్యోగం నుంచి తొలగించారని.. ఢిల్లీలో అధికారులను నియమించడం లేదని, బదిలీలు, పోస్టింగ్‌లు లేవని.. గత కొన్ని రోజులుగా ఎల్జీ ఎంహెచ్ఏక్ నిరాధారమైన లేఖలు రాస్తున్నారు. ఇవన్నీ కూడా చక్కగా ప్లాన్ చేసినట్లుగా ఉందన్నారు.

## సీఎం ఎంట్రీతో రసవత్తరంగా పాలమూరు పాలిటిక్స్

మిగతా 3లో

# సీబీఐ కస్టడీకి కవిత

- మూడు రోజుల పాటు విచారించనున్న సీబీఐ

**విశ్వసేన వాయిస్, , ఏప్రిల్ 12,ఢిల్లీ:**




బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీబీఐ కస్టడీ పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు రోజుల సీబీఐ కస్టడీకి అనుమతి ఇచ్చింది. దాంతో.. ఏఫ్రిల్ 13, 14, 15 తేదీల్లో కవితను కస్టడీకి తీసుకోనుంది సీబీఐ. అలాగే.. కస్టడీకి కోర్టు అనుమతి ఇవ్వడంతో కాసేపట్లో కవితను సీబీఐ హెడ్ క్వార్టర్స్‌కు తరలించనున్నారు. ఇక, ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కవితను కలిసేందుకు న్యాయవాదులు, కుటుంబ సభ్యులను అనుమతి ఇచ్చింది ఢిల్లీ కోర్టు.మరోవైపు.. కవితకు ఢిల్లీ కోర్టులో వరుసగా నిరాశ ఎదురవుతోంది. కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను ఢిల్లీ కోర్టు తోసిపుచ్చింది. సీబీఐ అరెస్ట్, సీబీఐ కస్టడీ పిటిషన్‌ను సవాల్ చేస్తూ కవిత పిటిషన్లు వేయగా.. ఆ రెండింటినీ తిరస్కరించింది.దక్షిణ భారతదేశానికి చెందిన ఒక మద్యం వ్యాపారి లైసెన్స్‌లను పొందేందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను కలిశారని, %ూూూ% మాజీ కమ్యూనికేషన్స్ చీఫ్ విజయ్ నాయర్‌తో సహా కవిత ఇతరుల ద్వారా చెల్లింపులను సమన్వయం చేసుకోవాలని చెప్పారని సీబీఐ ఢిల్లీ రూస్ అవెన్యూ కోర్టుకు తెలిపింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు కవితను మూడు రోజుల సీబీఐ కస్టడీకి అనుమతించింది ఢిల్లీ కోర్టు. ఇక సీబీఐ కస్టడీ, అరెస్ట్‌పై కవిత పెట్టుకున్న పిటిషన్లను కోర్టు తిరస్కరించింది.

ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్‌లో మార్చి నెలలో అరెస్టయిన బీఆర్ఎస్ నాయకురాలు కవితను మూడు రోజుల పాటు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కస్టడీకి పంపింది. సంబంధిత మనీలాండరింగ్ కేసులో ఆమె గతంలో ఏప్రిల్ 23 వరకు ఢిల్లీలోని తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తీహార్ జైలులో ఉన్న ఆమెను గురువారం సాయంత్రం సీబీఐ అరెస్ట్ చేసింది.మద్యం లైసెన్సుల కోసం ఢిల్లీలోని అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి రూ. 100 కోట్లు లంచం ఇచ్చే పథకంలో సాక్షి స్టేట్‌మెంట్‌లు, వాట్సాప్ చాట్‌లు, ఆర్థిక పత్రాలు ఆమెను ప్రధాన కుట్రదారు అని వాదిస్తూ, ఐదు రోజుల పాటు కవితను కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరింది. శనివారం నుంచి మూడు రోజుల పాటు తీహార్ జైలులో ఉన్న కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించనున్నారు.

# గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

- అదిష్టానం మేధోమథనం
- ఆశావహులు వెనక్కి తగ్గిన ఆశావహులు

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12,హైదరాబాద్ :**



లోక్ సభ ఎన్నికలకు అభ్యర్థులను శరవేగంగా ఎంపిక చేసిన కాంగ్రెస్ పార్టీ.. మూడు సీట్ల విషయంలో అచితూచి వ్యవహరిస్తోంది. అభ్యర్థుల ఎంపికకు తీవ్రంగా శ్రమిస్తోంది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు గానూ 14 స్థానాలకు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ నియోజకవర్గాలను పెండింగ్‌లో ఉంచింది. ఈ నియోజకవర్గాలకు సంబంధించి తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ మూడు నియోజకవర్గాలకు అత్యంత కీలకమైనవని ఆ పార్టీ భావిస్తున్నట్లు తెలిసింది.ఖమ్మంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్న భావన నాయకుల్లో ఏర్పడింది. దాంతో ఆ నియోజకవర్గానికి పోటీ ఎక్కువైంది. స్థానిక బలమైన నాయకులే కాకుండా స్థానికేతర నాయకులు కూడా ఆ సీటుపై కన్నేశారు. టికెటిస్తే చాలు గెలుస్తామన్న ధీమా ఆశావహుల్లో నెలకొంది. జిల్లాకు చెందిన బలమైన నాయకుల కుటుంబ సభ్యులు కూడా టికెట్ ఆశిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కుమారుడు టికెట్ ఆశించారు. అంతేకాకుండా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీ.హనుమంత రావు వంటి వారు సైతం పోటీకి ఆసక్తి కనబర్చారు. అయితే, అభ్యర్థిని ఎంపిక చేయడంలో ఆలస్యమవుతున్న క్రమంలో పలువురు ఆశావహులు వెనక్కి తగ్గినట్లు సమాచారం. తాజాగా తెరమీదికి కొత్త పేరు రావడం గమనార్హం. కమ్మ సామాజికవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తన చిరకాల మిత్రుడైన మండవ వెంకటేశ్వర రావుకు టికెట్ ఇప్పించడానికి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆశావహులు వెనక్కి తగ్గినట్లు సమాచారం ఆశావహులు వెనక్కి తగ్గినట్లు సమాచారంబీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బలంగా ఉన్న కరీంనగర్ లోక్ సభ స్థానాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్యనే పోటీ నెలకొని చివరికి బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ విజయం సాధించారు. ఈసారి కరీంనగర్‌లో ఎలాగైనా పాగా వేయాలన్న ఉత్సాహంతో కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. అభ్యర్థిని ఎంపిక చేయడానికి అన్ని కోణాలను పరిగణలోకి తీసుకుని అగ్రనాయకులు చర్చలు జరుపుతున్నారు. సామాజిక సమీకరణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ముఖ్యంగా వెలిశాల రాజేందర్ రావు, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అభ్యర్థిత్వాలను కాంగ్రెస్ అధిష్టానం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని అన్ని తానై ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో అభ్యర్థి ఎంపికలో ఆయన పాత్ర కూడా కీలకంగా మారింది.హైదరాబాద్ లోక్‌సభ సీటుకు అభ్యర్థిని ఎంపిక చేసే విషయంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఎంఐఎం పార్టీతో స్నేహపూర్వక బంధాన్ని నెరపాలని తెలంగాణ కాంగ్రెస్ సూత్రప్రాయంగా నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎంఐఎం పార్టీ నేతలు కూడా అదే వైఖరిని అవలంభిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి మాధవిలత గట్టి పోటీ ఇస్తారని భావిస్తున్న ఎంఐఎం.. బలహీనమైన అభ్యర్థిని బరిలోకి దించాలని కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ విజ్ఞప్తి చేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. హైదరాబాద్ లో ఎంఐఎంకి సహకరిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఇతర సీట్లలో ముస్లింల ఓట్లను పొందవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. అటు ఎన్నికల సమయం దగ్గర పడుతున్నకొద్దీ టికెట్లు దక్కించుకునేందుకు అశావాహుల్లో మాత్రం టెన్షన్ పెరుగుతోంది.,

# ఎండిపోతాయనుకున్న పంటలకు ప్రాణమొచ్చింది

**విశ్వసేన వాయిస్, , ఏప్రిల్ 12,నిర్మల్ :**



జిల్లాలో ఎండిపోతాయనుకున్న పంటలకు ప్రాణమొచ్చింది. మూసుకున్న కెనాల్ గేట్లు షరతులతో కూడిన ఒప్పందంతో తెరుచుకోవడంతో పంటలకు పునర్జీవం పోసినట్టైంది. కరువు కోరలతో తెలంగాణ వర ప్రదాయినైన శ్రీరాంసాగర్ జలాశయం డెడ్ స్టోరేజీకి చేరువవడంతో.. సాగుకు ఇవ్వలేమంటూ వారం రోజుల క్రితం అధికారులు చేతులెత్తేశారు. దీంతో కోతదశకొచ్చిన పంటలు ఎండిపోతున్నాయంటూ రైతులు రోడ్డెక్కారు. అటు అధికార, విపక్ష ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో ఎట్టకేలకు ఎస్సారెస్పీ నుండి నిర్మల్ జిల్లా సరస్వతి కెనాల్?కు సాగు నీరొచ్చింది. 30 వేల ఎకరాల వరి పంటకు ప్రాణం పోసింది.శ్రీరామ సాగర్ ప్రాజెక్టు(ఎస్సారెస్పీ) నుంచి సరస్వతి కెనాల్ ద్వారా ప్రతి ఏడాది 36 ఎకరాల్లో రెండు పంటలను పండిస్తున్నారు నిర్మల్ జిల్లా రైతాంగం. ఈ ఆయకట్టు కింద నిర్మల్ జిల్లాలోని సోన్, నిర్మల్ రూరల్, లక్ష్మణచాంద, మామడ, ఖానాపూర్, పెంబి మండలాల్లో మండు వేసవిలోను వరి పంట పుష్కలంగా పండుతుంది. గతంలోలాగే ఈ యాసంగి సీజన్‌లోను 30 వేల ఎకరాలకుపైగానే వరిని సాగు చేశారు సరస్వతి కెనాల్ ఆయకట్టు రైతులు. 30 వేల ఎకరాల్లో దాదాపు 28 వేలకు పైగా ప్రస్తుతం పొట్టదశలో ఉన్నాయి పంటలు. అయితే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు?లో వేసవి తాపానికి నీటి సామర్థ్యం భారీగా పడిపోయింది. డెడ్ స్టోరేజీకి చేరువవడంతో సాగుకు నీళ్లివ్వడం కష్టమని భావించిన ఎస్సారెస్పీ అధికారులు ఉన్నపళంగా ఎలాంటి సమాచారం లేకుండా సరస్వతి కెనాల్?కు సాగు నీటిని నిలిపి వేసింది. దీంతో ఈ ఆయకట్టు కింద పంట సాగు చేసిన రైతుల గుండెల్లో ఆందోళన మొదలైంది. మరో పది రోజులకు పైగా సాగునీరు సరఫరా అయితేనే పంటలు దక్కే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో కెనాల్?కు సాగు నీరు నిలిచిపోవడంతో ఏం చేయాలో తెలియక స్థానిక ఎమ్మెల్యేలకు మొరపెట్టుకున్నారు రైతులు. అయినా లాభం లేకపోవడంతో ఖానాపూర్ , కడెం మండలాల రైతులు రోడ్డెక్కారు. అటు నిర్మల్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు సైతం తమ ప్రాంతం రైతుల పరిస్థితిని అర్థం చేసుకుని.. వెంటనే ఎస్సారెస్పీ నుండి సరస్వతి కెనాల్?కు నీళ్లివ్వాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అయినా శ్రీరాంసాగర్ అధికారుల్లో చలనం లేకపోవడంతో ప్రాజెక్ట్?ను ముట్టడిస్తామంటూ హెచ్చరించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సరస్వతి ఆయకట్టుకు సాగు నీరు విడుదల చేశారు.అయితే ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం వారం రోజుల వరకు మాత్రమే సాగుకు నీళ్లు విడుదల చేస్తామని షరతులు పెడుతూ సాగు నీళ్లు విడుదల చేశారు అధికారులు. ఆ తర్వాత పంటలు ఎండిపోతున్నాయంటూ డిమాండ్ చేసినా లాభం లేదంటూ తేల్చి చెప్పారు. రైతులు మాత్రం ఈ షరతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తలాపున గోదారున్నా పంటలు ఎండి ఎడారవడమేనా అంటూ మండిపడుతున్నారు. ఈ కాలువ కింద ప్రస్తుతం 28 ఉపకాలువలు ఉన్నాయి. అయితే నిర్మల్ మండలం నుంచి ఖానాపూర్ మీదుగా కడెం వరకు దాదాపు 42 కిలోమీటర్ల పొడవునా ప్రవహించే ఈ సరస్వతీ కాలువ ఉపకాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. వారం రోజుల షరతులతో విడుదల చేసిన ఎస్సారెస్పీ సాగు నీళ్లు చివరికి పంటకు అందడం గగనమే అని తెలుస్తోంది. అయితే ఈ వారం రోజుల నీటి విడుదల ఘనత మాదంటే మాదంటూ అటు బీజేపీ, ఇటు అధికార పార్టీ కాంగ్రెస్ ఖయ్యానికి దిగడంపై రైతులు మరింత భగ్గుమంటున్నారు. సత్తా ఉంటే చివరి పంటకు నీళ్లొచ్చేదాక సాగునీటిని సరఫరా చేయండని డిమాండ్ చేస్తున్నారు. రాజకీయానికి తమను బలి చేయకండంటూ ఇరు పార్టీలను వేడుకుంటున్నారు సరస్వతి కెనాల్ ఆయకట్టు రైతులు.

## సిపిఐ(యం) తుది జాబితా విడుదల

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, విజయవాడ :** భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తుది జాబితాను ప్రకటించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. సిపిఐ(యం) రాష్ట్ర కమిటి సమావేశం ఈ రోజు ఆన్‌లైన్‌లో వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. దీనికి పోలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు హాజరయ్యారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపి దాని మిత్ర పక్షాలైన టిడిపి, జనసేనలను, బిజెపికి కొమ్ముకాస్తున్న నిరంకుశ వైసిపిని ఓడిరచడానికి ఇండియా వేదిక పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు చేసుకొని ఉమ్మడిగా పోటీ చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ చేసిన నిర్ణయం మేరకు సిపిఐ, కాంగ్రెసు పార్టీలతో చర్చల అనంతరం జరిగిన ఒప్పందం ప్రకారం ఈ కింది స్థానాలలో పోటీ చేయాలని రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయించిందని పేర్కొన్నారు.



**పార్లమెంటు :** 1) అరకు

అసెంబ్లీ: 1) రంపచోడవరం2) కురుపాం3) గాజువాక4) విజయవాడ (సెంట్రల్)5) గన్నవరం6) మంగళగిరి7) నెల్లూరు టౌన్8) పాణ్యం రాష్ట్రంలో ప్రధానమైన రెండు పార్టీలు, కూటములు బిజేపీకి లొంగిపోయిన నేపథ్యంలో ప్రధానమైన ఆ రాజకీయ కర్తవ్య నిర్వహణలో ఇండియా వేదిక పార్టీలు ఐక్యంగా సర్దుబాటు చేసుకొని పోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. గతంలో సిపియం పది అసెంబ్లీ స్థానాలు ప్రకటించినప్పటికీ రాజకీయ ఆవశ్యకత రీత్యా కాంగ్రెసుతో పై ఒప్పందం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాపితంగా సిపిఐ(యం) శ్రేణులు ఇండియా వేదిక పార్టీలైన సిపిఐ(యం), సిపిఐ, కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, రాష్ట్ర ప్రజానీకం ఓట్లు వేసి గెలిపించాలని వి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- **రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్**

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, గోదావరిఖని :**

యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి,కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.(ఐజి) అధికారులతో కలిసి ఆవిష్కరించారు.రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపొందించిన ఈ వాల్ పోస్టర్‌లో గంజాయి,కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత కమిషనరేట్ కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్

## మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలి

- **ఇది అధికారుల కను సన్నల్లోనే నడుస్తుందని అనుమానం**
- **ప్రశ్నిస్తే దాటవేసే ధోరణి లో అధికారులు**

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, వనపర్తి బ్యూరో :**


వనపర్తి పట్టణంలో మరో ఐదు సంవత్సరాల తర్వాత వనపర్తిలో చుట్టూ కొండలు ఉండేవి దాని చుట్టూ అడవి ఉండేదని చెప్పుకోనే దౌర్భాగ్యం కలుగుతుంది.దీనికి ముఖ్య కారణం మట్టి మాఫియా ఇసుక మాఫియా కట్టెల మాఫియా ఈ మూడు కలిసి పకృతి వినాశనానికి దారితీస్తుంది. దీన్ని పట్టించుకునే నాథుడే లేడు అధికారులు కూడా ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో ఉండి వారు చెప్పినట్లుగానే నడుస్తున్నారు. దీనికి ముఖ్య కారణం ఈ మాఫియా సామ్రాజ్యంలో ఉండేవారు ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వంలో చేరి ఇదేచ్ఛగా గుట్టలు చెట్లు కట్టలు దోచేస్తున్నారు. దీనివల్ల రాబోవు కాలంలో వర్షాలు లేక నీరు లేక అల్లాడుతారు. ఇవన్నీ తెలిసి కూడా అంతవరకు మేముండంలే అనే దూరంలో ప్రజాప్రతినిధులు అధికారులు ఉన్నారు.పీర్లగుట్ట వెనకాల 974 సర్వే నెంబర్ లో దాదాపు 1000 నుండి 1500 టిప్పర్ల వరకు తవ్వి పడేసి ప్లాట్లు వేసుకున్నారు. అలాగే మొబ్బుగుట్ట ప్రాంతాన్ని లేకుండా చేస్తున్నారు. అక్కడికి వెళ్లి ఎమ్మార్వో గారిని ఫోన్లో వివరాలు అడగగా అది ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కు ఇచ్చామని సమాధానం చెప్పారు.కానీ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ వారికి 471 సర్వే నెంబర్ లో ప్లాట్లు ఇచ్చారు కదా సార్ అని అడగగా నాకు తెలవదు మైనింగ్ వారిని అడగాలని సమాధానం ఇచ్చారు.దీన్నిబట్టి చూస్తే మైనింగ్ వారు ఎమ్మార్వో కి కమ్యూనికేషన్ లేక ఈ మాఫియా ఆడింది ఆట పాడింది పాటగా ఉన్నది. కనుక జిల్లా కలెక్టర్ దీని పరిశీలించి సరైన చర్యలు తీసుకోవాలని ప్రజల సొమ్మును కాపాడాలని అఖిలపక్ష ఐక్యవేదిక, సిపిఐ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నది. శుక్రవారం పరిశీలించిన వారిలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, శివ, రమేష్, అరవింద్ తదితరులు ఉన్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, వనపర్తి బ్యూరో :**


మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ బి.అర్.యస్ సీనియర్ నాయకులు షాసం.రామకృష్ణ కుమారుడు నితీష్ కుమార్ వివాహం చందనతో కోసిగి పట్టణములో లక్ష్మినరసింహ గార్డెన్ నందు జరిగింది. ఈ వివాహానికి హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. నిరంజన్ రెడ్డి వెంట మాజీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మెన్ వేంకటేశ్వర రెడ్డి,రాజ్ గోపాల్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా మారేపల్లి సుధీర్ కుమార్

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12,హైదరాబాద్:**

బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ పేరును ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఫైనల్ చేశారు. ఈ మేరకు కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎంపికపై ఆ నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ నాయకులతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం సుధీర్ కుమార్ పేరును ప్రకటించారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన సుధీర్ కుమార్ హన్మకొండ జడ్పీ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. 2001 నుండి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీకి విధేయుడుగా, అధినేత కేసీఆర్‌తో కలిసిపనిచేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహా సూచనలమేరకు అధినేత కేసీఆర్, సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి ప్రకటించారు.





## బిజెపి అభ్యర్థి గెలుపుకై ఇంటింటా ప్రచారం

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, వనపర్తి బ్యూరో :**

శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి పల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భారత ప్రసాద్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి యువ నాయకుడు పోతుగంటి భరత్ ప్రసాద్ కు అందరూ మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రిగా మూడవసారి నరేంద్ర మోడీ కి అవకాశం ఇవ్వాలంటే నాగర్కర్నూల్ నియోజకవర్గంలోని ప్రజలందరూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలబడి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో భరత్ ప్రసాద్ ను గెలిపించాలని మోడీ ఆశీస్సులతో నాగర్కర్నూల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ కన్వీనర్ విరాట్, బూత్ అధ్యక్షులు చరణ్, హరీష్ వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి అభ్యర్థికి భారీ మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలి

- **బిజెపి రాష్ట్ర నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, మున్నూరు రవీందర్**

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, వనపర్తి బ్యూరో :**

వనపర్తి రూరల్ మండలం పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు సంద వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపు కొరకై ప్రతి ఒక్క బూతు కార్యకర్త బూత్ కమిటీ అధ్యక్షుడు రాబోయే 30 రోజులలో కార్యక్షేత్రంలో ఉంటూ వారి వారికి కేటాయించిన బూత్ లలో ప్రతి ఇంటిని, ప్రతి ఓటరును మూడు పర్యాయాలు కలిసేలా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను దేశ అభివృద్ధిని వివరిస్తూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలిచి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థిని గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు, మండల నాయకులు చిన్నయ్య యాదవ్, లక్ష్మీకాంతరెడ్డి, శ్రీనివాసులు, సుదర్శన్, వెంకటేష్, అంజి, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్, జైపాల్ రెడ్డి, మధు రెడ్డి, కుమార్, నవీన్, రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి అధికారికంగా రాజీనామా

- **మాదిరెడ్డి జలందర్ రెడ్డి నర్వ. మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం, నారాయణపేట జిల్లా**

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, వనపర్తి బ్యూరో :**

బలవంతపు పరిస్థితులు పార్టీలో కొనసాగే నా సామర్థ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఇటీవలి పరిణామాల కారణంగా నేను బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి అధికారికంగా రాజీనామా చేస్తున్న బీజేపీతో నా పదవీకాలంలో, అంకితభావంతో పనిచేసే వ్యక్తులతో కలిసి పని చేయడం మా భాగస్వామ్య లక్ష్యాలు విలువలకు దోహదపడే అవకాశం నాకు లభించింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, విడిపోవడమే మంచిదని నేను నమ్ముతున్నాను.నేను బిజెపి సభ్యునిగా ఉన్న సమయంలో పార్టీ నాయకత్వానికి, నా సహచరులకు మద్దతుదారులకు వారి తిరుగులేని మద్దతు సహకారానికి నా ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మేము కలిసి చేసిన అభివృద్ధి గురించి నేను గర్వపడుతున్నాను మరియు మొదట్లో నన్ను ఈ పార్టీ వైపు ఆకర్షించిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాను.దయచేసి ఈ లేఖను అన్ని పాత్రల నుండి నా రాజీనామాకు అధికారిక నోటిఫికేషన్‌గా పరిగణించాలి. బిజెపిలో బాధ్యతలు, తక్షణం అమలులోకి వస్తాయి. నేను ఇతర హోదాలలో నా ప్రజా సేవను కొనసాగించాలని ఎదురు చూస్తున్నాను . సేవకు అంకితమై ఉంటాను నా నియోజకవర్గాల ప్రయోజనాలు నేను బిజెపితో ఉన్న సమయంలో నాకు అందించిన అవకాశాలు అనుభవాలకు మరోసారి ధన్యవాదాలు. రాజీనామా లేఖను పి.శ్రీనివాస్ బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణపేట జిల్లాకు పంపించారు.డికె అరుణ వైఖరి పట్ల అసహనం వ్యక్తం చేస్తూ బిజెపి పార్టీకి మక్తల్ బిజెపి అభ్యర్థి జలంధర్ రెడ్డి రాజీనామా.



## ప్రజలకు ఓటర్లందరికి రక్షణగా తామున్నామని ధైర్యం ఇచ్చేందుకే కవాతు

- **ఎస్ఐ జి. నాగేంద్రప్రసాద్**

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, మహానంది:**

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఓటర్లందరికి రక్షణగా తామున్నామని ధైర్యం ఇచ్చేందుకే పోలీసు కవాతునిర్వహిస్తున్నట్లు మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం మహానందిలో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసు కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి,కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు.ఎన్నికలలో ఎవరికి వారు స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకొనే వాతావరణం కల్పిస్తామన్నారు. గొడవలు సృష్టించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.ఎలాంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలైనా తమ దృష్టికి వచ్చినట్లయితే, వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని కోరారు.ప్రజలు పోలీసులకు సహకరిస్తూ, ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని, గొడవలు సృష్టించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.



## చంద్రబాబుతోనే ప్రజల భవిష్యతుకు గ్యారెంటీ

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, మహానంది:**

తెదేపా పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రంలో ప్రజలందరికీ భవిష్యతుకు గ్యారెంటీ అని టిడిపి నాయకులు ఉమా మహేశ్వర రెడ్డి, బిజెపి నాయకులు పి నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మూడవరోజు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా, ఇంటింటికి తిరిగి ప్రజలకు టిడిపి మిని మేనిఫెస్టో గురించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అధికారం లోకి రాగానే 18 ఏళ్లు నిండిన ప్రతి సోదరికి, ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, తల్లికి వందనం పథకం కింద చదువుకునే పిల్లలందరికీ రూ.15 వేలు అందించనున్నారని తెలిపారు. అలాగే మహిళలకు దీపం పథకం కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ప్రతి ఏడాది రూ.20 వేలు, నిరుద్యోగ యువతకు భృతి రూ.3 వేలు అందించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్ కోటేశ్వరరావు, పాములేటి, పి. బ్రహ్మం,ఇర్ఫాన్, కరీం,సలీం, జమీర్, సమీర్, శ్రీను, మునాఫ్ టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లు, నీటి సరఫరా సమీక్షలో సీఎం రేవంత్ సీరియస్..

(మొదటిపేజీ తరువాయి..)

మరింత కీలకమని సీఎం అప్రమత్తం చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజల అవసరాలకు సరిపోవటం లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పటి కంటే భూగర్భ జల మట్టం పడి పోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ఫిర్యాదు వచ్చినా వెంటనే అక్కడ తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సూచించారు. ఏ రోజుకారోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారథ్యంలో మిషన్ భగీరథ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్తు శాఖ అధికారులు తాగునీటి సరఫరాపై సమీక్ష జరపాలని సూచించారు.ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలని, అక్కడ సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా, మరింత డిమాండ్ పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్కు తెచ్చుకోవాలని, అందుకు తగిన ఏర్పాట్లు వెంటనే చేయాలని ఆదేశించారు. ఇటు సింగూర్ నుంచి నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. కృష్ణా బేసిన్లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సీఎం అధికారులకు సూచించారు.

హైదరాబాద్ లో ఇటీవల సిబ్బంది అత్యుత్సాహంతో ఒకచోట తాగునీటి సరఫరా నిలిచి పోయిందని ఈ సందర్భంగా సీఎం దృష్టికి వచ్చింది. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అకారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అటువంటి ఉద్యోగులపై ఉదాసీనంగా వ్యవహరిస్తే అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



## ఘనంగా శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్ఠాపన మహోత్సవం

- దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు
- కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, అమీన్ పూర్ :**
మున్సిపాలిటీ రాఘవేంద్ర కాలనీ లో శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా లిసంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఈ ఉత్సవానికి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సుధా గారిని వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.



## బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా కేతావత్ రవి నాయక్ నియామకం

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, వనపర్తి బ్యూరో :**
భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా కేతావత్ రవి నాయక్ ని శుక్రవారం వనపర్తి జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ నియామక పత్రమును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని గిరిజన ప్రజల యొక్క ఇబ్బందులను వారి అభివృద్ధి కొరకై పనిచేయాలని అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపు కొరకు పనిచేసి మూడవసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా పని చేసే దిశగా అడుగులు వేయాలని చెప్పడం జరిగింది.

## కోలీవుడ్ సినీ నటుడు అరుల్‌మణి కన్నుమూత

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, ,తమిళనాడు :**




ప్రముఖ కోలీవుడ్ సినీ నటుడు అరుల్‌మణి (65) గుండెపోటుతో కన్నుమూశారు. అరుల్‌గుండెపోటు రావడంతో వెంటనే ఆయన్ను రాయపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. అప్పటికే ఆయన మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

**10 రోజులుగా ఎన్నికల ప్రచారం**
అరుల్ మణి మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటిస్తున్నారు. అరుల్‌మణి ప్రస్తుతం అన్నాడీఎంకే తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. గత పది రోజులుగా పలు నగరాల్లో ఆయన నిర్విరామంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గురువారం చెన్నైకి వచ్చిన అరుల్ మణి అస్వస్థతకు గురయ్యారు.అరుల్‌మణి ప్రముఖంగా సింగం- 2, సామాన్యన్, స్లీప్‌లెస్ ఐస్, థెండ్రాల్, తాండవకొనే, రజినీకాంత్ లింగతో సహా పలు తమిళ చిత్రాలలో నటించారు. సూర్య సింగం, సింగం 2 సినిమాల్లో విలన్‌గా నటించారు. అరుల్‌మణి తమిళ సినిమాల్లో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా పలు సినిమాల్లో నటించారు. 'అళగి' సినిమా అరుల్ మణి కెరీర్‌ను మలుపు తిప్పింది. కోలీవుడ్‌లో ఇప్పటి వరకు అళగి, తెనారల్, పొన్నుమణి, ధర్మశీలన్, కరుపు రోజా, వేల్, మరుదమలై, కత్తు తమిళ్, వన యుద్ధం సహా 90 చిత్రాల్లో నటించారు. దాదాపు అందరు ప్రముఖ హీరోలతో ఆయన నటించారు.

## ఆస్పత్రిలో చేరిన నటుడు సాయాజీ షిండే

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12,హైదరాబాద్:**



ప్రముఖ నటుడు సాయాజీ షిండే ఆస్పత్రిలో చేరారు. గురువారం ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను మహారాష్ట్రలోని సతారాలో ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు. పలు పరీక్షల అనంతరం గుండెలో కొన్ని బ్లాక్స్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీంతో యాంజియోప్లాస్టీ చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు తెలిపారు.




## హిమాంనగర్ మల్లన్న జాతరలో పాల్గొన్న జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, జిన్నారం :**
జిన్నారం మండలం సోలాకపల్లి మధిర గ్రామం హిమాంనగర్ గ్రామం లో మల్లన్న జాతర లో జడ్పి వైస్ చైర్మన్ ప్రభాకర్ ప్రతేక పూజలు నిర్వహించి జాతరలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, రాజేష్, భార్గవ్, కృష్ణ, ఆంజనేయులు, పరమేష్ రెడ్డి, శాంతవర్మ రెడ్డి, నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఎంట్రీతో రసవత్తరంగా పాలమూరు పాలిటిక్స్

- నువ్వా నేనా అంటున్న కాంగ్రెస్, బీజేపీ

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12,మహబూబ్‌నగర్:**



స్థానంపై కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టాయి. సొంత అసెంబ్లీ నియోజకవర్గం కొడంగల్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోనే ఉండడంతో సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్‌గా తీసుకున్నారు. భారీ మెజారిటీ లక్ష్యంగా కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు. మరోవైపు బీజేపీ అభ్యర్థి డీకే అరుణ సైతం ఈ దఫా పార్లమెంట్ బరిలో విజయం సాధించేలా, ముఖ్యంగా కొడంగల్ నియోజకవర్గంలో మెజారిటీ సాధించాలన్న పట్టుదలతో ప్రణాళికలు రూపొందిస్తున్నారుమహబూబ్ నగర్ లోక్‌సభ నియోజకవర్గం రెండు జాతీయ పార్టీలకు హాట్ సీట్ గా మారింది. కాంగ్రెస్ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి డీకే అరుణ మధ్య పోరు రసవత్తరంగా సాగుతోంది. ఇన్నిరోజులు ఈ ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడిస్తే, తాజాగా సీన్ లోకి సీఎం రేవంత్ రెడ్డి ఎంటర్ కావడంతో మరింత ఇంట్రెస్టింగ్‌గా పాలమూరు రాజకీయాలు మారిపోయాయి. మహబూబ్‌నగర్ లో నువ్వా నేనా అన్నట్లు పోటా పోటీ పాలిటిక్స్ రాష్ట్ర వ్యాప్తంగా కాక రేపుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మహబూబ్ నగర్ ఎంపీ స్థానాల్లో హస్తం జెండా ఎగురవేసిందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సొంత అసెంబ్లీ నియోజకవర్గం కొడంగల్ లో మండలాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించి కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు. ఒక్క కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచే 50వేల మెజారిటీని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారు. అలాగే పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో సభలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. ఏప్రిల్ 15వ తేదీన నారాయణపేట నియోజకవర్గంలో తలపెట్టిన జన జాతర సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు.

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ**
ఇక ఈసారి పార్లమెంట్ పోరును బీజేపీ అభ్యర్థి డీకే అరుణ సైతం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇందుకోసం జిల్లాపై ఉన్న పట్టును, సుధీర్ఘ రాజకీయ అనుభవాన్ని రంగరిస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో పాగా వేయాలని, అక్కడి నుంచే మెజారిటీ ఓట్లు సాధించాలని లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కి పట్టున్న కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుంచి కార్యకర్తలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఇరు పార్టీలు మహబూబ్ నగర్ సీట్ ను కైవసం చేసుకునేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్నాయి. ఇక త్వరలోనే జాతీయ నేతలను సైతం రంగంలోకి దింపి రాజకీయాలను మరింత హీటెక్కించేందుకు సిద్ధమవుతున్నారు.

## పదేళ్లుగా కాంగ్రెస్ డౌన్‌ఫాల్

'మొదటిపేజీ తరువాయి...)
10శాతానికి పడిపోయింది. మహాకూటమితో అధికారాన్ని పంచుకున్నా ఎక్కువ రోజులు నిలబడలేదు.

**ఇద్దరంటే ఇద్దరే ఎమ్మెల్యేలు**
1989 నుంచి ఉత్తరప్రదేశ్‌లో అపోజిషన్ పాత్రనే పోషిస్తుంది కాంగ్రెస్. 1985 వరకు 40 శాతం ఓట్లతో బలంగా కనిపించిన హస్తం పార్టీ.. ఇప్పుడు 3శాతం ఓట్లకు పడిపోయింది. 403 ఎమ్మెల్యే సీట్లున్న యూపీలో.. కాంగ్రెస్‌కు ఇప్పుడు ఇద్దరంటే ఇద్దరే ఎమ్మెల్యేలు ఉన్నారు. 1952లో 388 సీట్లతో యూపీని పాలించిన కాంగ్రెస్‌కు.. ఇప్పుడు ఆ రాష్ట్రంలో కనీస ప్రాబల్యం కూడా లేకుండాపోయింది.
ఒడిశాలో 1995వరకు కాంగ్రెస్ హవా నడిచింది. ఆ తర్వాత 2000 సంవత్సరం నుంచి అపోజిషన్ బెంచ్‌కే పరిమితం అవుతూ క్రమంగా ఓట్లు.. సీట్లు కోల్పోతూ వస్తోంది.గుజరాత్‌లో కాంగ్రెస్ ఓట్లు, సీట్లున్నా..అధికారం చేపట్టే స్థాయికి ఎదగలేకపోతుంది. 1998 నుంచి ఇప్పటివరకు ఆరుసార్లు కాంగ్రెస్ ప్రతిపక్ష హోదాలోనే ఉండిపోయింది. సీట్ల విషయానికి వస్తే పడుతూ లేస్తూ.. 2022లో 22శాతం ఓటింగ్‌తో కేవలం 17 ఎమ్మెల్యే సీట్లు గెల్చుకుంది.

**ఢిల్లీలో తుడిచిపెట్టుకుపోయింది**
దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోయింది. ఈ అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ఒక్కరంటే ఒక్క ఎమ్మెల్యే లేరు. షీలాదీక్షిత్ 1985 నుంచి 2013 వరకు 15ఏళ్ల పాటు కాంగ్రెస్ సీఎంగా సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగారు. ఆమ్ ఆద్మీ పార్టీ వచ్చిన తర్వాత కాంగ్రెస్ పరిస్థితి ఢిల్లీలో కంచికే అన్నట్లుగా తయారైంది.
హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు కాస్త బలం ఉందనే చెప్పుకోవచ్చు. ఆ స్టేట్‌లో ఓడుతూ గెలుస్తూ వస్తోంది.. 2022లో 40 సీట్లతో పవర్‌లోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఇక హర్యానాలోనూ సేమ్ సిచ్యువేషన్. రెండు టర్మ్‌లు బీజేపీ, రెండు టర్మ్‌లు కాంగ్రెస్..అన్నట్లుగా అధికార మార్పిడి జరుగుతోంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌ది ఒక చరిత్ర. 2014వరకు కాంగ్రెస్ పార్టీకి ఆ రాష్ట్రంలో తిరుగులేదు. రాష్ట్ర విభజన.. ఆ సమయంలో కాంగ్రెస్ వ్యవహరించిన తీరుతో పార్టీ పరిస్థితి దారుణంగా పడపోయింది. ఒకటి రెండు శాతం ఓట్లకు పరిమితమయ్యే పరిస్థితి వచ్చింది.
రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణలోనైనా అధికారంలోకి వస్తామని భావించిన కాంగ్రెస్‌కు పదేళ్లపాటు ప్రతిపక్ష హోదానే దక్కింది. ఈసారి ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్. 2014లో 25శాతం ఉన్న కాంగ్రెస్ ఓట్ల శాతం ఇప్పుడు 40శాతానికి పెరిగింది.
1952లో మైసూర్ స్టేట్‌గా ఉన్నప్పటి నుంచి 1978వరకు కర్నాటకలో అధికారంలో కొనసాగుతోంది హస్తం పార్టీ. ఆ తర్వాత. అధికార మార్పిడి జరుగుతూ వచ్చింది. 2023లో జరిగిన ఎన్నికల్లో 135 సీట్లతో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ. గతానికి ఇప్పటికి ఓటు శాతం పెరిగినప్పటికి.. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం ఆశించిన ఫలితాలు వస్తాయా లేదా అన్న డైలమాలో ఉన్నారు నేతలు.తమిళనాడులో కాంగ్రెస్‌ది ఎప్పుడూ పొత్తుల సంసారమే. అయితే డీఎంకే లేకపోతే అన్నాడీఎంకేతో పొత్తులతో అధికారం చేపడుతోంది. కేంద్రంలో ఎంపీల మద్దతు తీసుకుంటుంది కాంగ్రెస్.
ఈశాన్య రాష్ట్రాల్లో మెజార్టీ సీట్లు లేకపోయినా.. ఆ రాష్ట్రాలు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అస్సాం, మణిపూర్, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, సిక్కింలో కాంగ్రెస్ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఇందులో మెజార్టీ రాష్ట్రాలు బీజేపీ చేతిలో ఉన్నాయి.1985 తర్వాత కాంగ్రెస్‌కు నాయకత్వం లోపం.. బీజేపీ లైమ్ లైట్‌లోకి రావడంతో హస్తం పార్టీ బలహీనపడుతూ వస్తోంది. ఒక్కో స్టేట్‌లో అధికారాన్ని కోల్పోవడంతో పాటు.. జాతీయ స్థాయిలో ఒంటరిగా నిలబడలేని పరిస్థితి వచ్చింది. చివరకు యూపీఏ, ఇండియా కూటమి అంటూ ప్రాంతీయ పార్టీలు ఇచ్చే సీట్లలోనే పోటీ చేసే పరిస్థితి వచ్చింది

## సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం యువతకు గొప్ప వరం

- రామానంద తీర్థ సంస్థను సందర్శించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, వనపర్తి బ్యూరో :**



స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీగా రామానంద తీర్థ సంస్థ అప్ గ్రేడ్ త్వరలో 30 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, 10 ఉమ్మడి జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ నోడల్ కేంద్రాలు ,119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, స్కిల్ డెవలప్మెంట్ లో యువతకు ఉచిత శిక్షణతోపాటు స్టైఫండ్ రామానంద తీర్థ సంస్థను సందర్శించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయానికి అనుగుణంగా రామానంద తీర్థ సంస్థలో సౌకర్యాలపై చిన్నారెడ్డి ఆరా తీశారు. 100 ఎకరాల స్థలంతోపాటు మెరుగైన వసతులు ఉన్నట్లు గమనించిన చిన్నారెడ్డి. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నిర్ణయం యువతకు గొప్ప వరం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అన్నారు.శుక్రవారం భూదాన్ పోచంపల్లి శివారులోని జలాల్ పూర్ గ్రామంలో ఉన్న రామానంద తీర్థ గ్రామీణ సంస్థను చిన్నారెడ్డి సందర్శించారు. సంస్థ ప్రాంగణం అంతా కలియ తిరిగి శిక్షణా కార్యక్రమాలు, ప్రయోగశాలలు, తరగతి గదులు, విద్యార్థుల హాస్టల్ గదులను చిన్నారెడ్డి నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి ఆ సంస్థ డైరెక్టర్ లక్ష్మీ సహా సిబ్బందితో సమావేశమయ్యారు. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీగా రామానంద తీర్థ సంస్థ అప్ గ్రేడ్ చేయాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయం అని, యువతీ యువకులకు గొప్ప వరం అని చిన్నారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. త్వరలో 30 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ప్రభుత్వ పరంగా కల్పించనున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉచిత శిక్షణతోపాటు స్టైఫండ్ కూడా యువతకు ఇవ్వనున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. 10 ఉమ్మడి జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ నోడల్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు నెలకొల్పనున్నట్లు చిన్నారెడ్డి వివరించారు.అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తనపై పెట్టుకున్న భరోసా నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని, లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఉద్యోగ ఉపాధి కార్యాచరణ అమలులోకి వస్తుందని చిన్నారెడ్డి వివరించారు. అర్బన్, రూరల్ వారీగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే అనేక స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు అందుబాటులో వస్తాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి అనుగుణంగా రామానంద తీర్థ సంస్థలో సౌకర్యాలపై చిన్నారెడ్డి ఆరా తీశారు. 100 ఎకరాల స్థలంతోపాటు మెరుగైన వసతులు ఉన్నట్లు చిన్నారెడ్డి గమనించారు. యూనివర్సిటీ స్థాయి కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు.

## బంగారు రామాయణం వితరణ చేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి లక్ష్మీనారాయణ్

- కృతజ్ఞతలు తెలిపిన మండ్ల దేవన్ననాయుడు
- తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, వనపర్తి బ్యూరో :**



భారతదేశానికి కూడిన రామాయణము హిందూ ధర్మము చరిత్రలోమహా పుణ్య కవి ఆదర్శ మూర్తి కోదండ రాముని చరిత్రను రాసిన మహర్షి వాల్మీకి అని తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామాయణంలో గ్రంథంలో 24,000 శ్లోకాలతో కూడిన రామాయణము దీంట్లో 500 బంగారము పేజీలు, 10902 శ్లోకాలు ఉన్నాయి. అయోధ్య రామాలయానికి బంగారు రామాయణ గ్రంధాన్ని కానుకగా అందజేసిన మధ్యప్రదేశ్ కు చెందిన విశ్రాంత? ఐఏఎస్? అధికారి లక్ష్మీనారాయణ్ కి తెలంగాణ రాష్ట్ర వాల్మీకుల తరపున ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతిని జాతీయ పండుగ దినంగా ప్రకటించాలి అలాగే రామాయణం గ్రంధాన్ని స్కూల్ పాఠ్యాంశంలో చేర్చాలి అలాగే అన్ని గవర్నమెంట్ ఆఫీస్ లో మహర్షి వాల్మీకి చిత్రపటాన్ని పెట్టాలి వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో పునరుద్ధరించాలి అని అన్నారు.

## పుస్తకాలు విజ్ఞాన దీపికలు

- సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, వనపర్తి బ్యూరో :**




వనపర్తి పట్టణంలో విన్నర్స్ స్టడీ సెంటర్ వారు నిర్వహిస్తున్న గ్రంథాలయానికి సాహితీ కళా వేదిక ప్రతినిధులు శుక్రవారం పుస్తక వితరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ పుస్తకాలు జ్ఞానానికి ప్రతీకలని పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న వారికోసం తమ సంస్థ పక్షాన అరుదైన దాదాపు వంద పుస్తకాలను అందజేయడం జరిగిందనీ ఆయన తెలిపారు. వనపర్తి విద్యాపర్తి గానే గాక విజేతలపర్తిగా నిలవాలని శంకర్ గౌడ్ ఆకాంక్షించారు. గ్రంథాలయ నిర్వాహకుడు విజయ్ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక సభ్యులు బైరోజు చంద్ర శేఖర్,బండారు శ్రీనివాస్, బొజ్జిబాబు,రామ్మోహన్, ఈశ్వర్, వరుణ్, భరత్ పాల్గొన్నారు.




## ఎన్నికల ప్రచార రథాల ప్రారంభం

- జెండా ఊపి ప్రచార రథాలను ప్రారంభించిన ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ
- నీలం మధుకు విజయ తిలకం దిద్ది ప్రచార శంఖారావం పూరించిన మంత్రి

**టీ మీడియా, ఏప్రిల్ 12, పటాన్ చెరు :**
పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ప్రచార రథాల ప్రారంభోత్సవ కార్యక్రమం పటాన్ చెరు మండలం రుద్రారం గణేష్ గడ్డ దేవాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి డిసిసి ప్రెసిడెంట్ నిర్మల, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు లతో కలిసి జెండా ఊపి ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎలక్షన్స్ పటాన్చెరు కోఆర్డినేటర్ శ్యామ్ గౌడ్, దేవస్థాన కమిటీ చైర్మన్ వెంకన్న, పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ ఇంచార్జ్ లు, జిల్లా కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మునిసిపల్, పట్టణ, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

**దేవస్థానంలో ప్రత్యేక పూజలు..**
ప్రచార రథ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి డిసిసి ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు గణేష్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ చైర్మన్ వెంకన్న, సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, పీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి డిసిసి ప్రెసిడెంట్ నిర్మల, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు లకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, సన్నాయి మేళాలతో దేవస్థానంలోకి ఆహ్వానించారు. వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవస్థానం కమిటీ శాలువాలతో నేతలను సన్మానించారు.

## తండ్రిని రోకలిబండతో కొట్టి చంపిన కొడుకు

**టీ మీడియా, ఏప్రిల్ 12, రామకృష్ణాపూర్ :**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ అల్లురిసీతరామరాజు నగర్ చెందిన బామండ్లపెల్లి రాయమల్లు(56), వృత్తి రిటైర్డ్ కార్మికుడు మద్యానికి బానిసై ఎప్పుడు ఇంట్లో వాళ్లతో గొడవ పడుతూ ఉండేవాడు,ఈ గొడవల కారణంగానే మొదటి భార్య మృతునికి దూరంగా ఉంటుంది.రెండో భార్య రాజేశ్వరి కొడుకు రాకేష్ (38)తండ్రి,కొడుకు సెల్ ఫోన్ విషయంలో గురువారం రాత్రి గొడవపడడం జరిగింది. కొడుకు రోకలి దుడ్డుతో మృతుడిని తలపై బలంగా కొట్టగా రాయమల్లు తల పలిగి రక్తం కారడంతో రాకేష్ ఇంట్లో నుండి పారిపోయాడు మృతుని భార్య రాజేశ్వరి ఆసుపత్రికి తీసుకుని వెళ్ళింది. చికిత్స చేస్తున్న రాత్రి పదిన్నర గంటలకు రాయమల్లు మృతి చెందాడు.ఈ కేసుని మంచిర్యాల్ డిసిపి అశోక్ కుమార్ సూచనలతో, ఏసిపి ఏ.రవి కుమార్ ఆద్వర్యంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, పోలీస్ సిబ్బంది 24 గంటల్లో రాకేష్ ను పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది.



## కార్మిక సంఘాలకు వెంటనే గుర్తింపు పత్రం ఇవ్వాలి

- తుమ్మల రాజారెడ్డి రాష్ట్ర సిఐటియు అధ్యక్షులు

**టీ మీడియా, ఏప్రిల్ 12, గోదావరిఖనిప్రతినిధి :**
రెండు సంవత్సరాల కాలపరిమితితో గెలిచిన కార్మిక సంఘాలకు వెంటనే గుర్తింపు పత్రం ఇవ్వాలని శుక్రవారం రాష్ట్ర సిఐటియు అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఆర్ జీవన్ జీడీకేటు ఇంక్లైన్ లో నూతన ఫిట్ కమిటీ పరిచయ కార్యక్రమంలో ఆర్జీ వన్ ఉపాధ్యక్షులు మహేష్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా రాష్ట్ర సీఐటీయూ అధ్యక్షులు రాజారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘాల ఎన్నికలు జరిగి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ గుర్తింపు పత్రం ఇవ్వకపోవడం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా పక్కదారి పట్టించడమేనని తెలిపారు. గుర్తింపు పత్రం ఇవ్వక పోయినప్పటికీ గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు అధికారిక కార్యక్రమం లో పాల్గొంటున్నారని ఎర్రజెండ్ అనే కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్గమని నమ్మిన కార్మికులకు ఏఐటీయూసీ గుర్తింపు సంఘం గా గెలిచి గుర్తింపు పత్రం తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని, అనేక మార్లు విమర్శలు చేసిన మీరు ఈరోజు అదే పరిస్థితి ఉన్నా కూడా ప్రశ్నించకపోవడం నాలుగు సంవత్సరాల కాలం పరిమితితో గుర్తింపు పత్రం ఇవ్వాలని కోరడం ఎర్రజెండా పేరు చెప్పుకొని కార్మికుల హక్కులను తాకట్టు పెట్టడం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించి, ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధపడాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏప్రిల్ నెల మొత్తం సామాజిక ఉద్యమకారులు బిటి రణదేవి, జ్యోతిరావు పూలే, అంబేద్కర్ జయంతిలో జరుగుతున్న సందర్భంగా సామాజిక ఉద్యమాలు కొనసాగిస్తున్న కెవిపిఎస్ లాంటి సంఘాలకు ఆర్థికంగా సహకరించాలని కోరిన మేరకు కార్మికులు పెద్ద ఎత్తున స్పందించారని తెలిపారు. నూతన పిట్ సభ్యులందరినీ మేనేజర్ కు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ జీవన్ కార్యదర్శి శ్రీనివాస్, రాజమౌళి, సత్తయ్య శ్రీనివాసరావు, రాములు, శంకరన్న సమ్మయ్య, సురేష్, కుమార్, బీమా నాయక్, జనార్ధన్, శ్రీనివాస్,ఈశ్వర్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# జార్జ్ ఆలోచనలతో విద్యార్థులు ముందుకెల్లాలి

## పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్,

## ఖమ్మంలో జార్జ్ రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా సదస్సు




**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, ఖమ్మం:** విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, గళం ఎత్తి ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యారంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై కొట్లడిన జార్జ్ రెడ్డిని విద్యార్థులు ఆదర్శంగా తీసువాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. స్థానిక ఖమ్మం నగరంలో జార్జ్ రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై ఆకతాయిలు చేస్తున్న ముకదాడులపై తిరుగుబాటు చేసిన ధీరయోధుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అన్నారు. జార్జి రెడ్డి ఏ మతోన్మాదం వ్యతిరేకంగా పోరాడడో వారే నేడు పాలకులుగా మారి 10 ఏళ్లు అరాచక పాలన చేసి దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు అమలు చెసే దుర్మార్గ స్థితి నెలకొంది అన్నారు. నేడు మరో దాఫా అధికారంలోకి రావడానికి చేసే ప్రయత్నాలను త్రిప్పి కొట్టాలన్నారు. కులాల పేరిట, మతాల పేరిట చిచ్చులు పెడుతూ, దేశభక్తి పేరుతో యువతను పెడదోవ పట్టించే



విధంగా పాకిస్తాన్, చైనా బుచి చూపి ఉద్వేగాలు రెచ్చగొడుతూ ఓట్లు దండుకునే కుయుక్తులకు నేటి విద్యార్థి యువతరం చరమగీతం పాడాలన్నారు. దేశంలో విద్యారంగాన్ని ధ్వంసం చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానం పేరుతో శాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదల్లో జపించేటువంటి దుర్మార్గ ఆలోచనలను అడ్డుకోవాలన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఆశ చూపెట్టి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిరుద్యోగ లోకాన్ని మోసం చేసిన బిజెపి ప్రభుత్వ తీరును ఎండగట్టాలన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే బిజెపి మాత్రం వారి భావజాల వ్యాప్తి కోసం పాఠశాలలో కౌన్సిలర్లు, యూనివర్సిటీలలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ పేరుతో వారి భావజాలం కలిగిన వారిని సరైనా విధానాలు పాటించకుండా డైరెక్ట్ నియమకాలు చేయడం నిరుద్యోగులను మోసం చేయడమేమన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న విద్యార్థి, యువత, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజలను చైతన్యం చేసి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే జార్జి రెడ్డికి అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షురాలు దీపిక నాయకులు సందీప్, శ్రీను, రమేష్, వైష్ణవి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# సాయి గణేష్ నగర్ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, ఖమ్మం రూరల్: ఏదులాపురం గ్రామపంచాయతీ శ్రీ సాయి గణేష్ నగర్ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొనకళ్ల సురేష్, ప్రధాన కార్యదర్శి మెరుగు భాస్కర్, కోశాధికారిగా శ్రీ వరుణ్ పిక్లా ఉపాధ్యక్షులు గుంటి రాంబాబు, గూగుల్ శంకర్, సుకుమార్, ఆలూరి సరిత, సహాయ కార్యదర్శిగా ఎల్లయ్య, విజయ రెడ్డి, మహిళా కార్యదర్శిలు వడ్లకొండ లావణ్య, శైలజ, స్రవంతి, అనూష 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కొనకండ్ల సురేష్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని హామీ ఇచ్చారు.

# పాతర్లపాడు స్టేజి వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన

## గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్టు సీఎం డి సయ్యద్ ఇమామ్




విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, తిరుమలాయపాలెం : మండల పరిధిలోని పాతర్లపాడు బస్ స్టేజి వద్ద సేవ్ వాటర్ సేవ్ ప్లాంట్ సమ్మర్ వాటర్ క్యాంపులో భాగంగా డ్రింకింగ్ ప్యూరిఫైడ్ వాటర్ చలివేంద్రాన్ని గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ సి ఎం డి హాజి సయ్యద్ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ సీఎం డి సయ్యద్ ఇమామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో మండు టెండలు దృష్టిలో ఉంచుకొని బస్సు స్టేజి వద్దకు వచ్చే పోయే ప్రయాణికులకు త్రాగునీరు అందించే ఉద్దేశంతో మినరల్ ప్యూరిఫైడ్ వాటర్ తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సైదా ఎస్ బి ఐ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ షేక్ ఇబ్రహీం సయ్యద్, డీలర్ మదార్ సయ్యద్ సిలార్ షేక్ జబ్బర్ సయ్యద్ ఇమామ్ సయ్యద్ చిన్న సైదా షేక్ దావూద్ డాన్ షేక్ సైదా షేక్ కరీం షేక్ ఖాసిం సయ్యద్ మదర్ సాహెబ్ గణేష్ ధరావత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మసీదులు వద్ద నామ ప్రచారం

విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, ఖమ్మం బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్థానిక మైనార్టీ నాయకులతో కలిసి ఖమ్మం నగరంలోని శుక్రవారపుపేట, బీకే బజార్ లోని మసీదుల వద్ద శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్ధించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని, పార్లమెంట్ లో ముస్లిం ల సమస్యలపై



మరింతగా గళం విప్పుతానని ఈ సందర్భంగా అన్నారు. ఈ సారి కూడా మీరే రావాలి.. మీరే కావాలని, మీకే ఓటు వేసి గెలిపించు కుంటామని ముస్లిం మైనారిటీ సోదరులు స్పష్టం చేశారు. నామ ప్రతి ఒక్క ముస్లిం సోదరుడిని ఆలింగనం చేసుకొని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మైనార్టీ నాయకులు తాజుద్దీన్, ఫిరోజ, ఫారూఖ్ హుస్సేన్, ఇజాద్, తౌశిఫ్, అప్సర్, బాబీ, మసీదు ఇమామ్ రెహ్మాన్, పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీల హక్కులకై పోరాడుదాం

## రోజుకు 600 రూపాయలు ఇవ్వాలి 200 రోజులు పని దినాలు కల్పించాలి

## ఏ,ఐ,పీ,కే,ఎం,ఎస్ రాష్ట్ర నాయకుడు బందెల వెంకయ్య.


## జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు




విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, ఖమ్మం: జిల్లా లోని తిరుమల పాలెం మండలం హస్నాబాద్ గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి ప్రతి ఒక్కరు హక్కులకై పోరాడాలని సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్) తెలంగాణ రాష్ట్ర నాయకుడు బందెల వెంకయ్య, ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మి డి హనుమంతరావు శుక్రవారం జరిగిన ఉపాధి హామీ కూలీల సమస్యలపై జరిగిన జనరల్ బాడీ లో అన్నారు. ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని. ఈ వేసవికాలంలో మంచినీటి సరఫరా ఏర్పాటు చేయాలని, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నిమ్మరసం, మెడికల్ కిట్లు, పని ప్రదేశంలో టెంట్లు వేసి పని చేయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, దూర ప్రాంతాలకు పనికి వెళ్తే రవాణా ఖర్చులు భరించాలని, పనిలో గాయపడ్డ వాళ్లకు వైద్య ఖర్చులు రోజువారి మాస్టర్లు వేయాలని,100 నుండి 200 రోజులు ప్రతి ఒక్కరికి పని దినాలు కల్పించాలని, ప్రమాదంలో గాయపడిన, మరణించిన వారి కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,కుటుంబా లో ఒకరికి ఉద్యోగం, లైఫ్ ఇన్సూరెన్స్ అవకాశాలు కల్పించాలని, కొలతలు లేకుండా వేతనం చెల్లించాలని. పెండింగ్ లో ఉన్న కూలీ వేతనాలు చెల్లించాలని. చిన్నపిల్లలకు హాయాలను నియమించాలని . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేశాడని మళ్లీ అధికారంలోకి రావడానికి బిజెపి ప్రభుత్వం తప్పుడు పద్ధతులు అనుసరిస్తుందని వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించి లౌకిక పార్టీలను ఓట్లేయాలని, ఉపాధి హామీ కూలీలకు పెంచిన వేతనం తక్షణ మే అమలు చేయాలని బందెల వెంకయ్య, తిమ్మి డి హనుమంతరావులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పై సమస్యలు మొత్తం పరిష్కారం కావాలంటే ఉపాధి హక్కుల కోసం పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. %వీ%ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు. ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్ జిల్లా నాయకుడు పసలాది వెంకన్న, కొత్తపల్లి వెంకటరెడ్డి, తండ అంజయ్య, నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నా రెడ్డి పాపిరెడ్డి, నారెడ్డి నరసింహారెడ్డి, పసలాది అరుణ, లక్ష్మి, బూబమ్మ వీరస్వామి, మాగి నాగయ్య, బెల్లం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కాలేజీల్లో ప్రవేశాలు గడువు పెంపు

## టిజిపిఎ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరకాల విజయకుమారి



విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, తిరుమలయపాలెం: మహనీయులు శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ టిజిపిఎ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరకాల విజయకుమారి మాట్లాడుతూ తెలంగాణా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీల్లో 261 బీసీ జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువును పొడిగించారు.విద్యార్థులు ఈనెల 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని గురుకుల సెట్ కన్వీనర్ బి సైదులు తెలిపారు అని ఆమె అన్నారు. ఈనెల 28న ప్రవేశ పరీక్ష ఉంటుందని స్పష్టం చేశారు. మరోవైపు ఏపీ లోని 352 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాల దరఖాస్తు గడువును ఈనెల 20 వరకు పొడిగించారు. కాబట్టి ప్రతిఒక్కరూ సోషల్ మీడియా సాధనాలను ఉపయోగించుకొని అవగాహన కల్పించాలని టిజిపిఎ పక్షాన కోరారు

# జార్జిరెడ్డి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

## జార్జి స్ఫూర్తితో విద్యారంగా సమస్యలపై పోరాటాలకు సిద్ధం అవుదాం

## పిడిఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్




**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, ఖమ్మం:** జార్జి రెడ్డి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని అని అన్నారు. జార్జిరెడ్డి స్ఫూర్తితో మతోన్మాదాన్ని ఓడించడమే వారికి నిజమైన నివాళలని పిడిఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ అన్నారు. శుక్రవారం ఈరోజు ఖమ్మం నగరంలోని గాంధీ చౌక్ బిసి బాయ్స్ హాస్టల్ లో ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి, వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. అనంతరం జి మస్తాన్ మాట్లాడుతూ నాడు జార్జిరెడ్డిని ఏ మతోన్మాదం హత్యగావించిందో నేడు అదే మతోన్మాదం కేంద్రంలో అధికారం చలాయిస్తూ ప్రజల మధ్య కులమత విభజన రేఖలు గీస్తుందని అన్నారు. అందులో భాగంగానే సి ఏ ఏ మరియు ఎన్ ఆర్ సి చట్టాలని తీసుకొచ్చి ముస్లింలను దేశ ద్వితీయ శ్రేణి పౌరుడుగా అభివర్ణిస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే సిఏఏ, ఎన్ఆర్ సి చట్టాలని తీసుకొచ్చి ముస్లింలను దేశ ద్వితీయ శ్రేణి పౌరుడుగా అభివర్ణిస్తుందని పేర్కొన్నారు. హంగర్ ఇండెక్స్ లో దేశం నానాటికి దిగజారుతుంటే మోడీ అచ్చేదిన్ అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్య విధానం పేరుతో విద్యారంగాన్ని పూర్తిగా కాషాయకరించి,కార్పొరేట్ కరుణించి పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మార్చనున్నారని అన్నారు. దేశ ప్రజల మౌలిక సమస్యలను గాలికొదిలి అయోధ్య రామమందిరం పేరా పబ్బం గడుపుతున్నారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ మెనూ విడుదల చేయాలి హాస్టల్స్ మరియు గురుకులాలకు సంత భవనాలను ఏర్పాటు చేయాలి. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి. ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి వారన్నారు తక్షణమే జార్జిరెడ్డి జీవిత చరిత్రలో పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఃభూఞాఖ% ఖమ్మం జిల్లా జిల్లా కోశాధికారి చందు జిల్లా సభ్యులు సాగర్ భాను, శ్రీకాంత్, శివరామకృష్ణ, మహేష్ తదితరు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, ఖమ్మం:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్



తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10గంటలకు తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయిపేటలో జరిగే శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 01.00గంట వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మధ్యాహ్నం 03.30గంటల నుంచి సాయంత్రం 06.00గంటల వరకు కొత్తగూడెం విద్యానగర్ లోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు

# ఇజ్రాయిల్ మరో దాష్టీకం

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, గాజాసిటీ:** ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా హమాస్ రాజకీయ విభాగం అధిపతి ఇస్మాయిల్ హనియే ముగ్గురు కుమారులను, నలుగురు మనవళ్లను యూదు దురహంకార సైన్యం బుధవారం అమానుషంగా పొట్టనబెట్టుకుంది. నాజీలను తలపిస్తున్న ఇజ్రాయిల్ ఆర్మీ చర్యపై అంతర్జాతీయంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈద్ సందర్భంగా గాజా సిటీని సందర్శించేందుకు హనీయే ముగ్గురు కుమారులు, నలుగురు మనవళ్లు కారులో వెళ్తుండగా ఇజ్రాయిల్ ఆర్మీ ఆ వాహనంపై బాంబులు వేసంది. ఈ దాడిలో కారు మొత్తం తునాతునకలైంది. అందులో ప్రయాణిస్తున్న వారంతా చనిపోయారు. ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్, ముజాహిద్దీన్ మూవ్‌మెంట్, అన్సర్ అల్లా తదితర సంస్థలు తీవ్రంగా ఖండించాయి. నాజీ సేనల పిరికిపంద చర్యగా దీనిని అభివర్ణించాయి. దీనిపై హనీయే స్పందిస్తూ, తన పిల్లలను చంపడం వల్ల హమాస్ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదని అన్నారు. గాజా కోసం పోరాటంలో ఎంతో మంది రక్తతర్పణం చేస్తున్నారని, వారి రక్తం కన్నా తన పిల్లల రక్తం విలువ ఎక్కువేమీ కాదని అన్నారు. పాలస్తీనా పూర్తి స్వాతంత్ర్యం కోసం హమాస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రఫాపై ఇజ్రాయిల్ దాడి మమ్మల్నేమీ భయపెట్టలేదని, దీనికి దీటుగా బదులిస్తామని హమాస్ నేత అన్నారు.హమాస్ నాయకుడి పిల్లలు, నలుగురు మనవళ్లను చంపిన పాశవిక చర్యకు బాధ్యత వహించకుండా తప్పించుకోవడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రయత్నిస్తున్నారు. తనకు సమాచారం ఇవ్వకుండా సైన్యం ఈ ఆపరేషన్ నిర్వహించిందని ఆయన ఇజ్రాయెల్ మీడియాకు చెప్పారు. ఇస్మాయిల్ హనీయె అమీర్, మహ్మద్ అబెల్, హాజీమ్ హనీయేలను, వారి పిల్లలను లక్ష్యంగా చేసుకున్నారని వారు హమాస్ యోధులని హమాస్ పేర్కొంది.



## ఆస్ట్రేలియా అభ్యర్థనను పరిశీలిస్తామన్న అమెరికా

వాషింగ్టన్: వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజేపై ఆస్ట్రేలియా అభ్యర్థనను పరిశీలిస్తామని అమెరికా అధ్యక్షుడు బైడెన్ బుధవారం ప్రకటించారు. అమెరికా దౌత్యపరమైన పత్రాలను ప్రచురించారన్న ఆరోపణలపై విచారణ కోసం బ్రిటన్ జైలులో అసాంజేను అప్పగించాలంటూ దశాబ్దకాలంగా అమెరికా ఒత్తిడి తీసుకువస్తున్న సంగతి తెలిసిందే. అధికారిక పర్యటన కోసం అమెరికా వచ్చిన జపాన్ ప్రధాని ఫుమియో కిషిదాకు బైడెన్ బుధవారం ఆతిథ్యం ఇస్తున్న సమయంలో ఆస్ట్రేలియా అభ్యర్థనపై బైడెన్ పైవిధంగా సమాధానమిచ్చారు.బైడెన్ వ్యాఖ్యలపై వికీలీక్స్ ఎడిటర్ ఇన్ చీఫ్ క్రిస్టిన్ స్పందించారు. జూలియన్‌పై వచ్చిన ఆరోపణలను బైడెన్ ఉపసంహరించుకోవడం ద్వారా భావప్రకటన స్వేచ్ఛను, ప్రపంచవ్యాప్తంగా జర్నలిస్టుల, ప్రచురణ కర్తల హక్కులను పరిరక్షించినట్లవుతుందని అన్నారు. ఈ చట్టపరమైన ప్రక్రియను ముగించాలని, జూలియన్‌ను విడిపించాలని, జర్నలిజం నేరం కాదని గుర్తించాలని తాము కోరుతున్నామని అన్నారు. గూఢచర్యం ఆరోపణలపై అసాంజేకు మరణ శిక్ష విధించమని అమెరికా అధికారులు హామీ ఇస్తే తప్ప ఆయనను అమెరికాకు అప్పగించలేమని బ్రిటీష్ కోర్టు గత నెలలో తీర్పునిచ్చింది.

# స్కాన్ చేయండి.. స్కామ్ చూడండి

## బిజెపికి వ్యతిరేకంగా తమిళనాడులో పోస్టర్లు

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, చెన్నై :** తమిళనాడులో లోక్‌సభ ఎన్నికలు జరగటానికి కొన్ని రోజుల సమయమే ఉన్నది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 19న అక్కడ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో ఈ ఎన్నికలను కేంద్రంలోని అధికార బిజెపి చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. అక్కడ బీజేపీకి వ్యతిరేకంగా పోస్టర్లు వెలిశాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్కామ్(కుంభకోణం)కు పాల్పడిందంటూ పలు ప్రదేశాల్లో కనిపించాయి. ఈ పోస్టర్లలో పైభాగంలో 'జీ పే' అని రాసి ఉన్నది. ప్రధాని మోడీ ఫొటోతో పాటు దానిపై ఒక క్యూఆర్ కోడ్ ఉన్నది. "స్కామ్ చూడటానికి స్కాన్ చేయండి" అని దానిపై రాసి ఉన్నది. ఆ పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే ఒక వీడియో ఓపెన్ అవుతున్నది. ఈ వీడియోలో ఒక వ్యక్తి.. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బిజెపి అవినీతి గురించి, కాగ్ నివేదిక హైలెట్ చేసిన అవకతవకల గురించి వివరిస్తూ కనిపిస్తుంది. పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో అవినీతి గురించి వివరించటమూ ఆ వీడియోలో ఉన్నది. బడా కార్పొరేట్లకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల మేర రుణాలను రైటాఫ్ చేసిందని ఆ వీడియో వివరించింది. బిజెపిని తిరస్కరించి, ఇండియా బ్లాక్‌కు మద్దతు తెలపండి అని ఓటర్లను కోరటం అందులో కనిపించింది. తమిళనాడులోని మొత్తం 39 లోక్‌సభ స్థానాలకు ఈనెల 19న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు ఒక వారం రోజుల సమయమే మిగిలి ఉండటం, బిజెపి కేంద్ర అధినాయకత్వం రాష్ట్రంలోని ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తరుణంలో ఇలాంటి పోస్టర్లు తమిళనాడులో దర్శనమివ్వటం ఆ పార్టీకి ప్రతికూల అంశమేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు




# కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి వైభవ్ కుమార్ తొలగింపు

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, న్యూఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి వైభవ్ కుమార్‌ను విజిలెన్స్ డైరెక్టరేట్ విధుల నుండి తొలగించింది. తాత్కాలిక నియామకాలకు సంబంధించి కేంద్ర సివిల్ సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించి వైభవ్ కుమార్‌ను నియమించారని విజిలెన్స్ డైరెక్టరేట్ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ తొలగింపు తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేశాడని వైభవ్ కుమార్‌పై 2007లో నోయిడా పోలీసులు కేసు నమోదు చేశారు. కేజ్రీవాల్‌కు వ్యక్తిగత కార్యదర్శిగా నియమించే సమయంలో ఈ కేసు వివరాలను వెల్లడించలేదని విజిలెన్స్ విభాగం పేర్కొంది. లిక్కర్ పాలసీకి సంబంధించి ఈ నెల 8న ఇడి వైభవ్ కుమార్‌ను విచారించిన సంగతి తెలిసిందే. ఈ చర్యపై ఆప్ నేత జాస్మిన్ షా తీవ్రంగా మండిపడ్డారు. తప్పుడు కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని, ఇప్పుడు ఆయన వ్యక్తిగత కార్యదర్శి సహా కేజ్రీవాల్ సిబ్బంది మొత్తాన్ని తొలగించే పని మొదలు పెట్టారని విమర్శించారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరో ఆప్ నేతపై వేటు వేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సిద్ధమైంది. ఓఖ్లా ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్‌పై అరెస్ట్ వారెంట్ కోరుతూ ఇడి బుధవారం ఢిల్లీ కోర్టుకు వెళ్లింది. ఢిల్లీ వక్ఫ్ బోర్డ్ నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయనను విచారణ చేయాలని ఇడి కోరింది. దరఖాస్తుకు మద్దతుగా కొన్ని పత్రాలు దాఖలు చేయడానికి ఇడి సమయం కోరడంతో సిబిఐ, ఇడి ప్రత్యేక న్యాయమూర్తి రాకేష్ సియాల్ విచారణను ఏప్రిల్ 18కి వాయిదా వేశారు.



# ఐరాస కీలక సంస్థలకు భారత్ ఎన్నిక !

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, న్యూయార్క్ :** ఐక్యరాజ్య సమితికి చెందిన అనేక కీలకమైన సంస్థలకు భారత్ ఎన్నికైంది. ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణా బోర్డు (ఐఎన్‌సిబి) కు మూడో పదవీ కాలానికి భారత్ నామినీ జగ్‌జిత్ పవాడియా అధిక ఓట్లతో తిరిగి ఎన్నికవడం ఇందులో ముఖ్య విజయం. 2025-2030 వరకు ఐదేళ్ల పదవీకాలానికి రహస్య బ్యాలెట్ ద్వారా పవాడియా ఎన్నికయ్యారు. పోటీ ఎక్కువగా వున్న ఈ ఎన్నికలో పవాడియాకు అధిక సంఖ్యలో 41 ఓట్లు లభించడం విశేషం. రెండో స్థానంలో వచ్చిన అభ్యర్థికి 30ఓట్లు లభించాయి. ఐదు సీట్లకు గానూ 24మంది అభ్యర్థులు బరిలో వున్నారు. భారత్ అభ్యర్థిపై వుంచిన విశ్వాసానికి, విలువైన మద్దతును అందించినందుకు సభ్య దేశాలకు భారత్ కృతజ్ఞతలు తెలియచేసింది. ఈ మేరకు భారత్ శాశ్వత రాయబార కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. 1954లో జన్మించిన జగ్‌జిత్ పవాడియా భారత ప్రభుత్వంలో 35ఏళ్ల పాటు వివిధ కీలక పదవులు నిర్వహించారు. 1968లో ఏర్పాటు చేసిన ఐఎన్‌సిబి, ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ మాదకద్రవ్యాల ఒప్పందాల అమలుకు స్వతంత్ర, క్వాసీ జ్యుడీషియల్ పర్యవేక్షకా సంస్థగా పనిచేస్తుంది.




# భారత్‌తో బంధం చాలా అవసరం..

## ఇండో-పసిఫిక్ సుస్థిరతపై అమెరికా

**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, వాషింగ్టన్:** భారత్‌తో బలమైన బంధం ప్రాముఖ్యతను అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్ మరోసారి నొక్కిచెప్పారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సుస్థిరతకు భారత్ చాలా అవసరమని ఉద్ఘాటించారు. అందుకనుగుణంగా ఇండియా సైనిక సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు సహకారం అందించాలని సెనెట్ ఆర్మ్‌డ్ సర్వీసెస్ కమిటీకి వివరించారు. ఈ మేరకు కావాల్సిన బడ్జెట్ ప్రతిపాదనలను వారి ముందుంచారు. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న సహకారం గురించి కమిటీకి ఆస్టిన్ తెలిపారు. హిందూ మహా సముద్రంలో భద్రత కోసం సంయుక్త సైనిక విన్యాసాలు, కీలక సమాచార మార్పిడి సహా ఇతర కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దీంతో ఆస్ట్రేలియా, భారత్, జపాన్, అమెరికా కలిసి చేస్తున్న ప్రయత్నాలకు దన్ను లభిస్తోందన్నారు. స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్ నిర్మాణానికి భారత్-అమెరికా మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం చాలా కీలకమని కమాండర్ అడ్మిరల్ జాన్ సి అక్విలినో సెనెట్ చట్టసభ్యులకు వివరించారు. ఈ మేరకు ఎయిర్ డొమైన్‌లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని విస్తరిస్తున్నట్లు తెలిపారు. రెండేళ్లకోసారి జరిగే ఏరో ఇండియాలో అమెరికా బీ-1బీ బాంబర్ విమానాలు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ద్వైపాక్షిక వైమానిక విన్యాసాలు 'కోప్ ఇండియా'లోనూ అగ్రరాజ్యం భాగస్వామ్యమవుతోందని అక్విలినో వివరించారు. టైగర్ ట్రయంఫ్ పేరిట భారీ విన్యాసాలనూ చేపట్టినట్లు గుర్తుచేశారు. భారత షిప్‌యార్డుల్లో అమెరికా నౌకల మరమ్మతులు సహా హిందూ మహాసముద్రంలో సహకారాన్ని బలోపేతం చేసుకోవాలనుకుంటున్నట్లు అక్విలినో చెప్పారు. 'లాజిస్టిక్స్ ఎక్స్ఛేంజ్ మెమొరాండం ఆఫ్ అగ్రిమెంట్' కింద వీటిని చేపట్టనున్నట్లు తెలిపారు.



## అత్యంత సమీపానికి అమెరికా-రష్యా శాటిలైట్లు

అంతరిక్షంలో భారీ ముప్పు తప్పింది. రష్యాకు చెందిన ఓ శాటిలైట్.. నాసాకు చెందిన మరో శాటిలైట్ అత్యంత చేరువకు వచ్చినట్లు వెల్లడైంది. వీటి మధ్య కేవలం 10 మీటర్ల కంటే తక్కువ దూరం నమోదైనట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో చోటుచేసుకున్న ఈ ప్రమాదకర పరిణామం.. తమనెంతో దిగ్భ్రాంతికి గురిచేసిందని అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా వెల్లడించింది. ఒకవేళ ఈ రెండూ ఢీకొని ఉంటే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉండేదని పేర్కొంది. భూ వాతావరణాన్ని పర్యవేక్షించేందుకు టైమ్‌డ్ (టీఐఎంఈడీ) ఉపగ్రహాన్ని నాసా అంతరిక్షంలోకి పంపింది. రష్యాకు చెందిన 'కాస్మోస్ 2221' శాటిలైట్.. ప్రస్తుతం పనిచేయడం లేదు. ఫిబ్రవరి 28న ఈ రెండు ఉపగ్రహాలు అత్యంత చేరువలోకి వచ్చినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. "కేవలం 10 మీటర్ల దూరంలోనే ఈ ఉపగ్రహాలు ప్రయాణించినట్లు ఇటీవల గుర్తించాం. గంటకు 10 వేల మైళ్ల వేగంతో ప్రయాణించే ఈ ఉపగ్రహాలు ఒకవేళ ఢీకొని ఉంటే పరిస్థితి భయంకరంగా ఉండేది. పరిణామాలు తీవ్రంగా ఉండేవి. యూఎస్ ఉపగ్రహం కూడా తీవ్రంగా దెబ్బతినేదే" అని నాసా పర్యవేక్షకుడు కొలొనెల్ పామ్ మెల్‌రాయ్ పేర్కొన్నారు. ఆ పరిణామం తనతోపాటు నాసా మొత్తాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని, చిన్న శకలాలు కూడా భూమిపై తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని అన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్-ఎస్)లో తమ విభాగంలో వాయువు లీక్ అవుతున్న విషయాన్ని రష్యన్ అధికారులు ధ్రువీకరించారు. దానివల్ల ఐఎస్ఎస్‌కు, అందులోని సిబ్బందికి ఎటువంటి ముప్పు లేదని స్పష్టం చేశారు. వీటిని నిపుణులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, ఏవైనా లోపాలు గుర్తిస్తే వాటిని వెంటనే సరిదిద్దే ప్రయత్నం సిబ్బంది చేస్తారని చెప్పారు.

## దక్షిణ కొరియా ఎన్నికల్లో ప్రతిపక్షాల ఘన విజయం

సియోల్: దక్షిణ కొరియా పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్ష ఉదారవాద పార్టీలు ఘన విజయం సాధించాయి. 300 స్థానాలకు ఎన్నికలు జరగ్గా గురువారం జరిగిన ఓట్ల లెక్కింపులో ప్రధాన ప్రతిపక్షం డెమోక్రాటిక్ పార్టీ, దాని మిత్రపక్షం 175 సీట్లను సొంతం చేసుకున్నాయి. మరో ఉదారవాద పార్టీకి దామాషా పద్ధతిలో 12 స్థానాలు దక్కే అవకాశం ఉంది. ప్రస్తుత అధ్యక్షుడు యూన్ సూక్ యోల్‌కు చెందిన అధికార పీపుల్ పవర్ పార్టీ, దాని మిత్రపక్షం కలిపి 109 సీట్లు మాత్రమే సాధించాయి. కౌంటింగ్ చివరి దశలో ఉండటంతో అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. మరో మూడేళ్లు పదవిలో కొనసాగనున్న యూన్ సూక్ యోల్‌కు ప్రస్తుత ఫలితాలతో ఇబ్బందికర పరిస్థితే అని చెప్పొచ్చు. అయితే ఈ ఫలితాలతో ప్రతిపక్ష పార్టీలకు పార్లమెంటుపై పూర్తి అధికారం వచ్చే అవకాశం లేదు. అధ్యక్షుడు వీటో చేసిన బిల్లులను ఆమోదించాలన్నా, ఆయనను పదవిలోంచి దించాలన్నా వారికి 200 సీట్లతో సూపర్ మెజారిటీ అవసరం. ప్రస్తుతం ఉన్న సీట్లతో ప్రతిపక్షాలు పార్లమెంటుపై తమ పట్టును బిగించే అవకాశం ఉంది. తద్వారా అధ్యక్షుడు యోల్.. చాలా పరిమితుల మధ్య తన అధికారాలను చెలాయించాల్సి ఉంటుంది.

# సిఎఎపై కాంగ్రెస్ మౌనం




**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, తిరువనంతపురం :** పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)పై కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో మౌనం వహించడాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శించారు. బిజెపి, సంఘపరివార్ ఆలోచనా తీరుకు కాంగ్రెస్ వైఖరి ఊతమిచ్చేదిగా ఉందన్నారు. సిఎఎను వ్యతిరేకిస్తూ వామపక్ష సంఘటనతో తొలుత చేతులు కలిపిన కాంగ్రెస్ కేరళ శాఖ తర్వాత జాతీయ నాయకత్వ ఆదేశాల మేరకు వెనకడుగు వేసిందని విజయన్ విమర్శించారు. అట్టింగాళ్‌లో సిపిఎం అభ్యర్థి వి.జారుకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. సిఎఎపై కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ మౌనం పాటిస్తున్నారని, ఆ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కూడా దీనిపై ఏమీ మాట్లాడలేదని అన్నారు. అమెరికాతో సహా పలు దేశాలు సిఎఎను విమర్శిస్తూ వ్యతిరేకిస్తుండగా, కాంగ్రెస్ మాత్రం దీనిపై ఒక వైఖరి తీసుకోలేకపోతోందని విమర్శించారు. మాజీ మంత్రి, సిపిఐ(ఎం) అభ్యర్థి థామస్ ఇజాక్‌ను కెఐఐఎఫ్‌బి మసాలా బాండ్ కేసులో ఎందుకు ఇడి అరెస్టు చేయలేదని కాంగ్రెస్ ప్రశ్నిస్తోందన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో యుడిఎఫ్ ఎంపీలకు ఎవరైతే ఓటు వేశారో వారు ఇప్పుడు నిరాశ చెందుతున్నారని అన్నారు. లౌకికయేతర జాతీయ సమస్యలపై ఒక్కసారి కూడా ఆ ఎంపీలు తమ వాణి వినిపించలేదని విమర్శించారు. శశి థరూర్, కె.సి.వేణుగోపాల్ వంటి సీనియర్ కాంగ్రెస్ నేతలు పలువురు సిఎఎను తాము మొదటనుండి వ్యతిరేకిస్తునే వున్నామని చెబుతూ వస్తున్నారు. సిఎఎకు వ్యతిరేకంగా తాను లోక్‌సభలో అనేకసార్లు ప్రసంగించానన్నారు.

# ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌ను ప్రారంభించిన గోల్డ్‌మెడల్



విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, భారతదేశంలోని మొదటి మూడు ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాల తయారీ కంపెనీలలో ఒకటైన గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్, ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో తమ కొత్త కార్పొరేట్ ఆఫీస్-కమ్ ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ అత్యాధునిక కార్యాలయాన్ని గోల్డ్‌మెడల్ బ్రాండ్ అంబాసిడర్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ప్రారంభించారు. గోల్డ్‌మెడల్ బ్రాండ్‌కు విజయవాడ ఓ ప్రత్యేక స్థానం కలిగి ఉంది, ఎందుకంటే ఈ బ్రాండ్ చాలా కాలం క్రితం, అంటే, 1979లో ఎలక్ట్రికల్ ఉత్పత్తుల రిటైలర్‌గా విజయవాడలో పుట్టింది. విజయవాడ, ఈ బ్రాండ్‌కు జన్మస్థలం, దక్షిణాది మార్కెట్‌లలో బ్రాండ్ యొక్క విక్రయాలు, మార్కెటింగ్ ప్రయత్నాలను సమన్వయం చేస్తూ సంస్థ యొక్క దక్షిణ భారత ప్రధాన కార్యాలయం కూడా ఇక్కడే వుంది. విజయవాడలోని ప్రముఖ ప్రదేశమైన వన్ టౌన్‌లో ఉన్న ఈ కొత్త కార్యాలయంలో సిబ్బంది కోసం నాలుగు అంతస్తుల కార్యాలయ స్థలంతో పాటుగా దాని గ్రౌండ్, మొదటి అంతస్తులలో విశాలమైన షోరూమ్ ఉన్నాయి. ఈ అత్యాధునిక షోరూమ్ దాని విస్తృతమైన మాడ్యులర్ స్విచ్‌లు, హోమ్ ఆటోమేషన్ సొల్యూషన్స్, విద్యుత్ పొదుపు చేసే ఎల్ఈడి లైట్లు, అత్యున్నత నాణ్యమైన ఫ్యాన్‌లు, లీనమయ్యే మ్యూజిక్ ప్లేయర్‌లు, గోల్డ్‌మెడల్ నుండి మరిన్ని ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది. 15,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విశాలంగా నిర్మించబడిన ఈ ఆఫీస్-కమ్-షోరూమ్ సంస్థ యొక్క దక్షిణాది కార్యకలాపాలకు గుండెకాయ మాత్రమే కాదు, నిర్మాణ పరిశ్రమలోని వ్యక్తులకు గోల్డ్‌మెడల్ నుండి సరికొత్త ఆవిష్కరణలను చూసేందుకు ఒక సమావేశ కేంద్రంగా కూడా ఉంటుంది.

## ఎలక్షన్స్ తర్వాత రేట్లు పెంచనున్న ఎయిర్‌టెల్!



విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, న్యూఢిల్లీ: టెలికం కంపెనీలు ఎలక్షన్స్ తర్వాత కచ్చితంగా టారిఫ్‌లు పెంచుతాయని ఎనలిస్టులు చెబుతున్నారు.రేట్ల పెంపు కనీసం 15-17 శాతం ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. టారిఫ్‌లను మొదట ఎయిర్‌టెల్ పెంచుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ 1 తో ఎంపీ ఎన్నికలు ముగుస్తాయి. జూన్ 4 న రిజల్ట్స్ వెలువడనున్నాయి. టెలికం కంపెనీలు చివరిసారిగా 2020 లో టారిఫ్ రేట్లను 20 శాతం మేర పెంచాయి. ఎయిర్‌టెల్ యావరేజ్ రెవెన్యూ పెర్ యూజర్ (ఆర్పూ) ప్రస్తుతం రూ.208 దగ్గర ఉందని, 2026-27 నాటికి ఈ నెంబర్‌ను రూ.286 కు పెంచుకోవాలని చూస్తోందని యాంటిక్ స్టాక్ బ్రోకింగ్ ఓ స్టేట్‌మెంట్‌లో పేర్కొంది. ఇండస్ట్రీలో ఈ కంపెనీ ఆర్పూనే ఎక్కువగా ఉందని తెలిపింది. 'టారిఫ్‌లను పెంచడం ద్వారా ఎయిర్‌టెల్ ఆర్పూ రూ.55 పెరుగుతుంది. 2జీ కస్టమర్లను 4జీకి మార్చడం ద్వారా మరో రూ.10 పెరుగుతుంది. 4జీ, 5జీ కస్టమర్లు ఎక్కువ డేటా ప్లాన్‌ను ఎంచుకునేలా చేయడం, పోస్ట్‌పెయిడ్ ప్లాన్లను అమ్మడం ద్వారా కంపెనీ ఆర్పూ అదనంగా రూ.14 పెరుగుతుంది' అని ఈ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ వెల్లడించింది. ఎయిర్‌టెల్ కస్టమర్ల బేస్ ఏడాదికి 2 శాతం చొప్పున వృద్ధి చెందుతుందని అంచనా వేసింది. టారిఫ్ హైక్, 2జీ అప్‌గ్రేడేషన్, ఫైబర్ టూ హోమ్ వృద్ధి చెందడం, 5జీ అమలు చేశాక క్యాపెక్స్ తగ్గడంతో రానున్న మూడేళ్ల వరకు ఎయిర్‌టెల్ స్ట్రాంగ్‌గా కనిపిస్తోంది. ఈ కంపెనీ పెర్ఫార్మెన్స్ అదిరిపోతుంది' అని పేర్కొంది. సమస్యలు కూడా లేకపోలేదని, ప్రత్యర్థి కంపెనీలతో పోలిస్తే డిఫరెంట్ రూట్‌లో 5జీ సర్వీస్‌లను కంపెనీ తీసుకొచ్చిందని, కానీ సబ్‌స్క్రయిబర్లు పడిపోయే అవకాశం తక్కువని తెలిపింది

# 'సాల్వ్ ఫర్ టుమారో'

## సీజన్ 3ని ప్రారంభించిన సామ్ సంగ్




విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్ సంగ్, ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ఁ టెక్నాలజీ ట్రాన్స్ ఫర్, ఐఐటీ ఢిల్లీ, ఎలక్ట్రానిక్స్ఁ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, భారతదేశంలో ఐక్యరాజ్యసమితి కార్యాలయం వ్యూహాత్మక సహకారంతో తన ఫ్లాగ్‌షిప్ సీఎస్ఆర్ కార్యక్రమం - 'సాల్వ్ ఫర్ టుమారో' మూడో ఎడిషన్‌ను ప్రకటించింది. సాల్వ్ ఫర్ టుమారోతో, సామ్‌సంగ్ దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలు, సమస్యలను పరిష్కరించే సంస్కృతిని తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకుంది. సాల్వ్ ఫర్ టుమారో 2024ని సామ్ సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్ ఁ సీఈఓ శ్రీ జేబీ పార్క్, డా. సందీప్ ఛటర్జీ, ఎలక్ట్రానిక్స్ ఁ ఐటి మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్, సైంటిస్ట్, భారతదేశంలోని ఐక్యరాజ్యసమితి రెసిడెంట్ కోఆర్డినేటర్ షోంబీ ఇతర ప్రముఖుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సీఎస్ఆర్ కార్యక్రమం వినూత్న పరిష్కారాల శక్తిని, జీవితాలను మార్చే సామర్థ్యాన్ని గుర్తిస్తుంది. బలమైన సామాజిక ప్రభావాన్ని చూపుతుంది. ఈ సంవత్సరం, 'సాల్వ్ ఫర్ టుమారో' ప్రోగ్రామ్ రెండు విభిన్న ట్రాక్‌లను పరిచయం చేసింది. స్కూల్ ట్రాక్, యూత్ ట్రాక్. ప్రతి ఒక్కటి నిర్దిష్ట థీమ్‌ను చాంపియన్ చేయడానికి అంకితం చేయబడింది. వివిధ వయసుల వర్గాలను లక్ష్యంగా చేసుకుంది. రెండు ట్రాక్‌లు ఒకేసారి నడుస్తాయి, విద్యార్థులందరికీ సమాన అవకాశం, స్థాయి పోటీ క్షేత్రాన్ని నిర్ధారిస్తుంది. స్కూల్ ట్రాక్ అనేది 14-17 సంవత్సరాల వయస్సు గల విద్యార్థుల కోసం రూపొందించబడింది. "కమ్యూనిటీ మరియు ఇన్‌క్లూజన్" అనే థీమ్‌పై దృష్టి సారిస్తుంది. వెనుకబడిన వర్గాల ఉన్నతి, సామాజిక ఆవిష్కరణల ద్వారా అందరికీ ఆరోగ్యం ఁ సామాజిక చేరికల సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ఈ ట్రాక్ నొక్కి చెబుతుంది.

## జెఎల్ఆర్ ఇండియా అమ్మకాల్లో 81% వృది

విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, న్యూఢిల్లీ : భారత్‌లో లగ్జరీ కార్ల అమ్మకాలకు డిమాండ్ పెరగింది. టాటా గ్రూపునకు చెందిన ప్రముఖ లగ్జరీ కార్ల కంపెనీ జాగ్వర్ ల్యాండ్ రోవర్ (జెఎల్ఆర్) అమ్మకాలు రికార్డ్ స్థాయిలో పెరగడమే ఇందుకు నిదర్శనం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో జెఎల్ఆర్ 81 శాతం వృద్ధితో 4,436 యూనిట్లను విక్రయించింది.



2009లో భారత మార్కెట్‌లో ప్రవేశించినప్పటి నుంచి ఇదే అత్యంత మెరుగైన అమ్మకాలని పేర్కొంది. అన్నింటింకి మించి గత ఐదేళ్లలో ఈ ఏడాది నమోదు చేసిన వృద్ధే అత్యధికమని ఆ కంపెనీ పేర్కొంది. గడిచిన ఏడాదిలో మొత్తం రిటైల్ అమ్మకాల్లో రేంజ్ రోవర్ 160 శాతం, డిఫెండర్ 120 శాతం పెరిగాయని జెఎల్ఆర్ తెలిపింది. ఇక ఈ మధ్యే ప్రారంభమైన 2024 మోడల్ డిస్కవరీ స్పోర్ట్, రేంజ్ రోవర్ ఎవోక్ ఈ ఏడాదికి 50 శాతం, 55 శాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయి. 2024 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికంలో మొత్తం రిటైల్ అమ్మకాలు 43 శాతం వృద్ధితో 854 యూనిట్లుగా నమోదయ్యాయి. "గతేడాదిలో జెఎల్ఆర్ ఇండియా రిటైల్ అమ్మకాల్లో రికార్డులను సృష్టించింది. రాబోయే రోజుల్లో మా వ్యూహాలను పెంచుకుని వృద్ధిపై మరింత దృష్టి సారిస్తాం. మా ఉత్పత్తి విభాగాల్లో, ముఖ్యంగా రేంజ్ రోవర్, డిఫెండర్ బ్రాండ్‌లలో గత ఏడాది మేము సాధించిన సానుకూల లాభాలు భారతదేశంలో అధిక నాణ్యత గల ప్రీమియం లగ్జరీ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తున్నాయి." అని జెఎల్ఆర్ ఇండియా ఎండి రాజన్ అంబ తెలిపారు.

# బంగారం కొనుగోలుదారులకు కాస్త ఊరట..

విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, న్యూఢిల్లీ: బంగారం కొనాలనుకునేవారికి కాస్త ఊరట. అని చెప్పవచ్చు. గత కొన్ని రోజులగా గరిష్టస్థాయిలో పెరిగిన బంగారం ధరలు శుక్రవారం స్వల్పంగా పెరిగాయి. బంగారం ధరలు పెరగడమే గానీ తగ్గడం లేదు. దీంతో ఇప్పట్లో బంగారం కొనడం కష్టమేనని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అయితే వెండి ధరలు మాత్రం శుభవార్త చెప్పాయి. శుక్రవారం ఒక్కరోజులోనే భారీ స్థాయిలో తగ్గింది. దేశీయంగా బంగారం ధరలు ఎంత పెరిగాయి? ప్రస్తుత ధరలు ఎలా ఉన్నాయి? ఆ వివరాల్లోకి వెళితే..బులియన్ మార్కెట్ ప్రకారం.. ఏప్రిల్ 12న ఓవరాల్ గా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,200గా నమోదైంది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాములకు రూ.72,220 గా ఉంది. ఏప్రిల్ 10న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.66,100తో విక్రయించారు. 10 గ్రాముల బంగారానికి గురువారంతో పోలిస్తే శుక్రవారం రూ.100 పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,360 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.72,370 గా నమోదైంది.ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.66,200 కొనసాగుతోంది. 24 క్యారెట్లు రూ.72,220 పలుకుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.67,260 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.73,370తో విక్రయిస్తున్నారు. బెంగుళూరులో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.66,200 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.72,220తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.66,200తో విక్రయిస్తున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.72,220తో విక్రయిస్తున్నారు.



# మెకిన్సీలో 360 ఉద్యోగుల కోత




విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, న్యూయార్క్ : పొదుపు చర్యల్లో భాగంగా టెక్ దిగ్గజాలు వరుసగా వేటు వేస్తున్నాయి. మరోవైపు ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలకు దిగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రముఖ గ్లోబల్ కన్సల్టింగ్ దిగ్గజం మెకిన్సీ 360 మంది ఉద్యోగులను ఇంటికి పంపించనుందని బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. సంస్థలో పనిచేస్తున్న వారిలో 3 శాతం మందిని తొలగించే యోచనలోనూ ఉందని పేర్కొంది.డిజైన్, డేటా ఇంజినీరింగ్, క్లౌడ్, సాఫ్ట్‌వేర్ సహా పలు విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 12,000 మంది సిబ్బందిపై ఈ లేఆఫ్స్ ప్రభావం ఉండనున్నట్లు పేర్కొంది. తొలగింపులతో పాటు పలువురు ఉద్యోగుల పనితీరుపై కూడా హెచ్చరించినట్లు తెలిపింది. సుమారు 3వేల మంది ఉద్యోగులను పనితీరులో మెరుగుదల అవసరం గురించి హెచ్చరించినట్లు బ్లూమ్‌బర్గ్ పేర్కొంది.

# గడ్డు కాలం ముగిసింది..
# గాడిన పడుతున్నాము..



విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, న్యూఢిల్లీ : ఇటీవల పైలట్ల నుంచి తీవ్ర ఆందోళనను ఎదుర్కొన్న విస్తారా ఎయిర్‌లైన్స్ కార్యకలాపాలు తిరిగి పుంజుకుంటున్నట్లు ప్రకటించింది. గత వారం చోటు చేసుకున్న సర్వీసుల రద్దు, ఆలస్యంపై విస్తారా ఎయిర్‌లైన్స్ సిఇఒ వినోద్ కన్నన్ విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గడ్డు పరిస్థితులు తొలగిపోయాయని సిబ్బందితో నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశంలో పేర్కొన్నారు. కార్యకలాపాలు కూడా గాడిన పడ్డాయని తెలిపారు. ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చిన కొత్త కాంట్రాక్టుతో వేతనాలు తగ్గుతాయని విస్తారా పైలట్లు అసంతృప్తితో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థ నిర్ణయాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అనారోగ్యం సాకుతో వారంతా మూకుమ్మడిగా సెలవులు పెట్టారు. దీంతో మార్చి 31 నుంచి ఏప్రిల్ 2 మధ్య సగానికి పైగా సర్వీసులు రద్దయ్యాయి. అర్ధంతరంగా విమానాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీనిపై విస్తారా యాజమాన్యాన్ని రెగ్యులేటర్ డిజిసిఎ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆ సంస్థ పైలట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాజీకి వచ్చిందని సమాచారం. వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వటంతో వివాదం సద్దుమణిగినట్లు ఆ వర్గాలు తెలిపాయి. తాము ప్రణాళికలను మరింత పటిష్ఠంగా రూపొందించి ఉండాల్సిందని కన్నన్ పేర్కొన్నారు. ఈ అనుభవం తమకు ఒక గొప్ప గుణపాఠమని తెలిపారు. ఆర్థిక సంవత్సరం ఆరంభం చాలా సవాళ్లతో ప్రారంభమైందని పేర్కొన్నారు. తమ ప్రయాణికుల ఇబ్బందుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించగలిగామన్నారు. విమానాల రద్దు, ఆలస్యం వల్ల ప్రభావితమైన ప్యాసింజర్లకు తగిన పరిహారం చెల్లించామన్నారు.

## జీడీపీ అంచనా 7 శాతానికి పెంపు..

విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ వృద్ధి అంచనాను అంతకుముందు 6.7 శాతం నుంచి 7 శాతానికి పెంచినట్టు ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) తెలిపింది.ఇండియా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ పెట్టుబడుల ద్వారా బలమైన వృద్ధిని సాధిస్తుందని పేర్కొంది.వినియోగదారుల డిమాండ్‌లో మెరుగుదల ఉంటుందని ఏడీబీ ఔట్‌లుక్ ఏప్రిల్ ఎడిషన్‌లో పేర్కొంది. ఏడీబీ ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో భారతదేశం "ప్రధాన వృద్ధి ఇంజన్"గా ఎదుగుతుందని వివరించింది. 2025ు26 ఆర్థిక సంవత్సరానికి భారతదేశ వృద్ధిని శాతంగా అంచనా వేసింది. వృద్ధి బలంగా ఉంటుందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి అంచనాలు 2022ు23 ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన 7.6 శాతం జీడీపీ కంటే తక్కువే! 2022ు 23 ఆర్థిక సంవత్సరంలో వినియోగం




బాగుండటంతో జీడీపీ వృద్ధిని పెంచిందని ఏడీబీ తెలిపింది. 2024ు25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ 6.7 శాతం వృద్ధి చెందుతుందని గత ఏడాది డిసెంబర్‌లో ఏడీబీ అంచనా వేసింది. సాధారణ రుతుపవనాల అంచనాలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించడం, తయారీ సేవల రంగాలలో స్థిరమైన ఊపందుకోవడం వల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి 7 శాతంగా అంచనా వేశామని ఆర్‌బీఐ గత వారం పేర్కొంది. 2024 ఆర్థిక సంవత్సరంలో వృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై అధిక మూలధన వ్యయం, ప్రైవేట్ కార్పొరేట్ పెట్టుబడుల పెరుగుదల, బలమైన సేవా రంగ పనితీరు ఇందుకు కారణమని తెలిపింది

# సంజూకి బిగ్ షాక్..

## ఇంకోసారి జరిగితే నిషేధమే?

విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12, 2024 ఐపిఎల్ సీజన్ లో ఎలాంటి అంచనా లేకుండా బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ జట్టు.. అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటుంది



అన్న విషయం తెలిసిందే అంచనాలకు మించి రాణిస్తుంది.ప్రత్యర్థి ఎవరైనా సరే చిత్తుగా ఓడిస్తూ.. వరుస విజయాలు సాధిస్తూ దూసుకుపోతుంది ఇప్పటివరకు ఐదు మ్యాచ్లు ఆడిన రాజస్థాన్ రాయల్స్ జట్టు కేవలం ఒకే ఒక్క మ్యాచ్లో మాత్రమే పరాజయం పాలు అయింది మిగతా నాలుగు మ్యాచ్లలో కూడా ఘన విజయాన్ని సాధించి అటు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతుంది అని చెప్పాలి.అయితే ఇటీవల గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో సంజూ సేన ఓటమిపాలు అయింది. నువ్వా నేనా అన్నట్లుగా ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ పోరులో చివరికి రాజస్థాన్ రాయల్స్ జట్టు తమ ముందు ఉంచిన టార్గెట్ ను చేదించిన గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. కాగా గుజరాత్ ఇప్పటివరకు ఆరు మ్యాచ్లు ఆడగా కేవలం 3 మ్యాచ్ లలో మాత్రమే సాధించి పాయింట్లు పట్టికలో ఆరో స్థానంలో కొనసాగుతోంది అని చెప్పాలి. అయితే ఇప్పటికే గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడిపోయి ఈ సీజన్లో మొదటి పరాజయాన్ని చవిచూసిన రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఇక ఇక ఇప్పుడు మరో బిగ్ షాక్ తగిలింది అన్నది తెలుస్తోంది. ఇలా గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓటమితో బాధలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ కి బిగ్ షాక్ ఇచ్చారు ఐపీఎల్ నిర్వహకులు. స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి ఐపీఎల్ గవర్నమెంట్ కౌన్సిల్ 12 లక్షల ఫైన్ విధించింది. ఇటీవల గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్లో నిర్ణీత సమయంలో ఓవర్లు పూర్తి చేయనందుకు ఆయనకు ఈ జరిమానా పడింది.

# సింధుకు చుక్కెదురు

## ప్రీ క్వార్టర్‌ఫైనల్లో పరాజయం



విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12,ప్రతిష్టాత్మక ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో భారత షట్లర్ల పోరాటానికి తెరపడింది. జంబో బృందంతో చైనాకు చేరుకున్న భారత బ్యాడ్మింటన్ జట్టు.. రెండో రౌండ్‌కే చాప చుట్టేసింది. 2024 పారిస్ ఒలింపిక్స్ ముంగిట ఫామ్‌లోకి రావాలని ప్రయత్నిస్తున్న రెండు సార్లు ఒలింపిక్ మెడలిస్ట్ పి.వి సింధు మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్లో పరాజయం పాలైంది. 69 నిమిషాల పాటు సాగిన ప్రీ క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో పి.వి సింధు పోరాడినా ఓటమి తప్పలేదు. మ్యాచ్‌కు ముందు చైనా షట్లర్, ఆరో సీడ్ హన్ వీపై 5-0 క్లీన్ రికార్డుతో బరిలోకి దిగిన సింధు మూడు గేముల మ్యాచ్‌లో నిరాశపరిచింది. 18-21, 21-13, 17-21తో సింధు పోరాడి ఓడింది. ప్రీ క్వార్టర్స్ మ్యాచ్‌ను సింధు దూకుడుగా మొదలెట్టింది. 8-4తో ఆరంభంలోనే ఆధిక్యం దక్కించుకుంది. 14-8తో మరింత ముందుకెళ్లిన సింధు ఆ తర్వాత వరుస తప్పిదాలు చేసింది. సుదీర్ఘ ర్యాలీలతో సింధుపై పైచేయి సాధించిన చైనా షట్లర్ 15-15తో స్కోరు సమం చేసింది. గేమ్‌ను నియంత్రణలోకి తీసుకున్న హన్.. వెనక్కి తగ్గలేదు. 21-18తో తొలి గేమ్‌ను సొంతం చేసుకుంది. కీలక రెండో గేమ్‌లో సింధు ఎదురుదాడి చేసింది. దూకుడుగా ఆడుతూ పాయింట్ల వేట సాగించింది. దీంతో 16-8తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. పుంజుకునేందుకు చైనా అమ్మాయి ఎన్ని ప్రయత్నాలు చేసినా సింధు జోరు తగ్గలేదు. 21-13తో రెండో గేమ్‌ను సింధు సొంతం చేసుకుంది. మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లింది. డిసైడర్‌లో సింధుకు మంచి ఆరంభం దక్కినా.. తెలుగు తేజం సద్వినియోగం చేసుకోలేదు. 8-4తో చైనా అమ్మాయి ముందంజలోకి వెళ్లింది. లాంగ్ ర్యాలీలతో దూకుడు ప్రదర్శించిన చైనీస్ షట్లర్ ఈ క్రమంలో తప్పిదాలు చేసింది. దీంతో 10-10తో స్కోరు సమమైంది. ఈ సమయంలో పుంజుకున్న హన్ 17-10తో భారీ ఆధిక్యం సాధించి

# ఒలింపిక్స్‌కు ముందే 90 అందుకోవాలని..

విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12 పారిస్ ఒలింపిక్స్‌కు ముందే 90 మీటర్ల మార్కును అందుకుంటాననే నమ్మకముందని భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా చెప్పాడు. "పారిస్ ఒలింపిక్స్‌కు ముందే 90 మీటర్ల దూరం అందుకునేందుకు ప్రయత్నిస్తా.అందుకు తగ్గట్లు సన్నద్ధమయ్యా. దక్షిణాఫ్రికా, టర్కీల్లో జరిగిన శిబిరాల్లో జావెలిన్ విసరడంపైనే కాక ఫిట్‌నెస్, బలం పెంచుకోవడంపై దృష్టి సారించా. దీని వల్లే బల్లెం విసిరే టెక్నిక్ కూడా మెరుగైంది. సహచర ఆటగాడు కిశోర్ జెనా కూడా గొప్పగా రాణిస్తున్నాడు. నాకంటే




ముందే అతడు 90 మీటర్లు అందుకున్నా ఆశ్చర్యపోవక్కర్లేదు" అని చోప్రా అన్నాడు. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించడంతో తన ఆత్మవిశ్వాసం ఎన్నో రెట్లు పెరిగిందని.. ఈ స్ఫూర్తితోనే పారిస్‌కు వెళ్తున్నట్లు నీరజ్ పేర్కొన్నాడు. "టోక్యో క్రీడల తర్వాత ఆత్మవిశ్వాసం ఎంతో పెరిగింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ, రజతాలు సాధించా. డైమండ్ లీగ్ ట్రోఫీ నెగ్గా. ఆసియా క్రీడల స్వర్ణమూ గెలిచా" అని నీరజ్ చెప్పాడు. 2022 స్టాక్‌హోమ్ డైమండ్ లీగ్‌లో చోప్రా కెరీర్‌లో ఉత్తమంగా 89.94 మీటర్ల దూరాన్ని అందుకున్నాడు. ఆ నిర్ణయం అథ్లెటిక్స్‌కు మేలే చేసేదే: ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన అథ్లెట్‌కు రూ.41.60 లక్షలు బహుమతిగా ఇవ్వాలన్న ప్రపంచ అథ్లెటిక్స్ నిర్ణయాన్ని నీరజ్ స్వాగతించాడు. ఇది అథ్లెట్లకు మేలు చేసే విషయమని చెప్పాడు. "ఆదాయ పరంగా చూసుకుంటే ఫుట్‌బాల్, టెన్నిస్‌లో ఉన్నంత డబ్బు అథ్లెటిక్స్‌లో లేదు. పారిస్ ఒలింపిక్స్‌లో పసిడి గెలిచిన అథ్లెట్స్‌కు ఒక్కొక్కరికి రూ.41.60 లక్షల నగదు బహుమతి ఇవ్వాలని ప్రపంచ అథ్లెటిక్స్ నిర్ణయం సంతోషాన్ని

# దిగొచ్చిన ఫ్రెంచ్ అథ్లెటిక్స్!

విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12 ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య జోక్యంతో ఫ్రెంచ్ అథ్లెటిక్స్ నిర్వాహకులు దిగి వచ్చారు. ఇటీవల వాడా విడుదల చేసిన 2022 వార్షిక డోపింగ్ నివేదిక ప్రకారం భారత్‌లో అత్యధిక శాతం పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. డోపింగ్ అంశంలో ఎటువంటి రిస్క్ తీసుకునే ఆలోచనలో లేని ఫ్రెంచ్ అథ్లెటిక్స్.. అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్యాలెండర్‌లో భాగమైన ' ది మీటింగ్ డె లిమోగస్' టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు రిజిస్టర్ చేసుకున్న ముగ్గురు భారత అథ్లెట్లను పోటీ నుంచి దూరం



పెట్టింది. ఫ్రెంచ్ అథ్లెటిక్స్ నిర్వాహకుల నిర్ణయం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య సైతం ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించింది. దీంతో టోర్నీ నిర్వాహకులు తప్పిదాన్ని సరిదిద్దుకున్నారు. ముగ్గురు భారత అథ్లెట్లు పోటీపడవచ్చని తాజాగా ఓ ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉండగా, వాడా నివేదిక ప్రకారం భారత్‌లో 3865 శాంపిల్స్ (బ్లడ్, యూరిన్)ను పరీక్ష చేశారు. ఇందులో 3.2 శాతం అనగా 125 శాంపిల్స్ పాజిటివ్‌గా తేలాయి. కనీసం 2000 శాంపిల్స్ పరీక్ష చేసిన దేశాల్లో భారత్‌లోనే అత్యధిక పాజిటివ్ రేటు నమోదైంది.

# గోపీచంద్ విశ్వం ఫస్ట్ స్ట్రైక్ విడుదల




విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12 మంచి కట్ ఔట్ తో యాక్షన్ హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును అందుకున్న గోపీచంద్ చాలా కాలం నుంచి సక్సెస్ లేక సతమతమవుతున్నాడు. ఆయన బాక్స్ ఆఫీస్ వద్ద సాలిడ్ సక్సెస్ అందుకొని చాలా కాలం అయింది.లాస్ట్ టైం వచ్చిన బీమా సినిమా కాస్త పరవాలేదు అనిపించినప్పటికీ కమర్షియల్ గా మాత్రం పూర్తి స్థాయిలో లాభాలను అందించలేకపోయింది.ఇక ఇప్పుడు ఎలాగైనా సక్సెస్ అందుకోవాలి అని సీనియర్ స్టార్ డైరెక్టర్ శ్రీనువైట్ల తో గోపీచంద్ ఒక సినిమా చేస్తున్నాడు.చాలా రోజుల నుంచి విదేశాల్లో షూటింగ్ జరుపుకున్న ఈ సినిమా షూటింగ్ దాదాపు చివరి దశకు చేరుకుంది. ఈ మూవీడైరెక్టర్ శ్రీనువైట్లకు కూడా ఈ మూవీ చాలా కీలకం కానుంది. ఒకప్పుడు దూకుడు లాంటి ఇండస్ట్రీ హిట్టుతో టాప్ డైరెక్టర్ గా కొనసాగిన శ్రీను వైట్ల ఆ సినిమా తరువాత వరుస ఫ్లాపులు అందుకున్నాడు.చాలా కాలంగా ఆయన కూడా సక్సెస్ చూడలేదు.కాబట్టి ఈ సినిమాతో ఈ కాంబినేషన్ తప్పనిసరిగా మంచి హిట్ కొట్టాల్సిన అవసరం చాలా ఉంది. ఇక సినిమా ఫస్ట్ స్ట్రైక్ అంటూ ఒక టీజర్ ని విడుదల చేశారు. విశ్వం అనే టైటిల్ తో రూపొందుతున్న ఈ మూవీ టీజర్ లో గోపీచంద్ గతంలో ఎప్పుడు లేనంత డిఫరెంట్ క్యారెక్టర్ తో కనిపించబోతున్నట్లు ఇదివరకే దర్శకుడు వివరణ ఇచ్చాడు. ఇక ఈ ఫస్ట్ స్ట్రైక్ లో గోపీచంద్ ఒక గన్నుతో పెళ్లిలోకి వెళ్లి అక్కడ అందర్నీ చంపేసిన విధానం చూస్తే ఖచ్చితంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.అసలు అందరూ సంతోషంగా పెళ్లి చేసుకుంటున్న సమయంలో గోపీచంద్ ఎందుకు వారందరిపై బుల్లెట్ల వర్షం కురిపించాడు అనేది సినిమా చూస్తే కానీ అర్థం కాదు. ఒకవేళ గోపీచంద్ ఇందులో సీరియల్ కిల్లరా?

# రామ్ చరణ్‌కి అరుదైన గౌరవం..!?



విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12 త్రిబుల్ ఆర్ సినిమాతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపును సంపాదించుకున్నాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. ఇక అలాంటి మన స్టార్ హీరోకి తాజాగా ఒక అరుదైన గౌరవం దక్కింది.అదేంటంటే చెన్నైలోనే పల్లవరంలోని వేల్స్ వర్చువల్ యూనివర్సిటీరామ్ చరణ్ కి గౌరవ డాక్టరేట్ ను ప్రకటించడం జరిగింది. ప్రస్తుతం ఇదే వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక అసలు విషయం ఏంటంటే ఈనెల 13 న చెన్నైలోని పల్లవరంలోనే వేల్స్ వర్చువల్ యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఇందులో భాగంగానే అక్కడికి శని నిర్మాతలు యూనివర్సిటీ ఛాన్సలర్ ఈసారి గణేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరపబోతున్నారు.ఇక ఈ వేడుకల కి మెగా పవర్ స్టార్ రాంచరణ్ ముఖ్యఅతిథిగా రాబోతున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధ్యక్షులు డిజి సీతారాం తెలుగు సినీ ఇండస్ట్రీకి రామ్ చరణ్ అందించిన సేవలకి గాను మేఘ పవర్ స్టార్ రాంచరణ్ కి ఈ గౌరవమైన డాక్టరేట్ ను అందజేయబోతున్నారు. కాగా ఈ వేడుకకు మెగా పవర్ స్టార్రామ్ చరణ్ తో పాటు రాజకీయ ప్రముఖుల సైతం రాబోతున్నారు. ఇక ఇప్పుడు ఈ వార్త తెలిసిన తర్వాత రామ్ చరణ్ కి అరుదైన గౌరవం దగ్గర అభిమానులు అందరూ పెద్ద ఎత్తున ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా మెగా పవర్ స్టార్రామ్ చరణ్ కి శుభాకాంక్షలు చెప్తున్నారు. ఇక రామ్ చరణ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తున్నారు

# సూపర్ లుక్‌లో మెరిసిన ప్రియమణి..!

విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12 టాలీవుడ్ సినీ ఇండస్ట్రీని ఒక ఊపు ఊపేసి ఇప్పుడు బాలీవుడ్ కి మకాం మార్చింది ప్రియమణి. రావణ్ చెన్నై ఎక్స్ప్రెస్ ఫ్యామిలీ వెబ్ సిరీస్ లతో మంచి గుర్తింపును తెచ్చుకుంది.బాలీవుడ్ కింగ్ షారుఖ్ ఖాన్ అట్లీ కాంబినేషన్ లో వచ్చిన జవాన్



సినిమాలో ఒక కీలక పాత్రలో కనిపించి అదరగొట్టేసింది. ఆ తర్వాత వరస సినిమాలు చేస్తూ హిట్ లతో దూసుకుపోతోంది. మలయాళం లో వచ్చిన నేను తెలుగు ఓటిటి మూవీ భామకలాపం టు హిందీసినిమాఆర్టికల్ 370 సినిమాల్లో నటించింది. ఆ సినిమాలన్నీ కూడా వరుసగా మంచి విజయాలను అందుకుంటున్నాయి.అయితే తాజాగా అజయ్ దేవగన్ సరసన మైదాన్ సినిమాలో కూడా కనిపించింది ఈమె. ఏప్రిల్ 10 నుండి థియేటర్ల లో సందడి చేస్తున్న ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకుంది. అయితే రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అచ్చం ముస్లిం మహిళల తయారై ఫోటోల కి ఫోజులు ఇచ్చింది ప్రియమణి. గ్రీన్ గాగ్రా చోళీ ధరించి ముంతాజ్ జువెలరీ తో అలంకరించుకుంది. అలా మంచిగా రెడీ అయిన ఈమె తనకి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియా వేదికగా తన అభిమానులతో షేర్ చేసుకుంది. ఈద్ ముబారక్ అని తన అభిమానులకు తెలిపింది. అయితే దీనిపై మీరు చాలా ఆనందంగా ఉన్నారని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను పేర్కొంది.. అయితే జై శ్రీరామ్ అంటూ కొంత మంది రాసుకొస్తున్నారు. నవరాత్రికి కూడా ఏం పోస్టు చేయలేదంటూ కామెంట్స్ చేస్తున్నారు. నిజాలు తెలుసుకోకుండా ఆమెను నెటిజన్లు ఇలాంటి తిక్క ప్రశ్నలు వేస్తున్నారు. వాస్తవానికి ఆమె అయ్యంగార్ సామాజిక వర్గానికి చెందిన మహిళ

# ఓ సాధారణ వ్యక్తి

## భారీగా డబ్బు సంపాదిస్తే?



విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12 దుల్కర్ సల్మాన్ తాజాగా 'లక్కీ భాస్కర్' అనే బహు భాషా చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్‌కి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. రంజాన్‌ను పురస్కరించుకుని తాజాగా చిత్ర టీజర్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఒక సాధారణ వ్యక్తి, అసాధారణ స్థాయికి ఎలా చేరుకున్నాడు అనే ఆసక్తిని రేకెత్తిస్తూ రూపొందించిన టీజర్ ఆకట్టుకుంటోంది. ఒక మధ్యతరగతి వ్యక్తి, భారీ మొత్తంలో డబ్బు ఎలా సంపాదించాడు? అతని జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? అనే ప్రశ్నలతో టీజర్‌ని మలిచిన తీరు మెప్పించింది. అలాగే టీజర్‌లో దుల్కర్ సల్మాన్ పలికిన సంభాషణలు, కెమెరా పనితనం, నేపథ్య సంగీతం కట్టిపడేశాయి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందిన 'సార్/వాతి' వంటి ఘన విజయం తర్వాత దర్శకుడు వెంకీ అట్లూరితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ రూపొందిస్తున్న సినిమా కావడం విశేషం. మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్‌కి జోడిగా నటిస్తున్నారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# ఏటా దర్శకరత్న అవార్డ్స్




విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 12 దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణ రావు 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఆయన ప్రియ శిష్యులు సన్నాహాలు చేస్తున్నారు. దాసరి బహుముఖ ప్రతిభను నేటి తరానికి గుర్తు చేస్తూ... వారిలో స్ఫూర్తిని నింపేందుకు 'దర్శకరత్న డి.ఎన్.ఆర్.ఫిల్మ్ అవార్డ్స్' పేరిట తెలుగు సినిమా రంగానికి చెందిన వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి పట్టం కట్టి, దాసరికి ఘన నివాళులు అర్పించనున్నారు. దర్శకరత్నతో సుదీర్ఘమైన అనుబంధం కలిగిన దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకులు రేలంగి నరసింహారావు నిర్మాత సి.కళ్యాణ్ అధ్యక్ష కార్యదర్శులుగా ఇందుకోసం ఏర్పాటైన కమిటీలో ఆడిటర్‌గా, ఆర్థిక సలహాదారుగా బి.ఎస్.ఎన్. సూర్యనారాయణ, ఫిల్మ్ జర్నలిస్ట్ ప్రభు, ధీరజ అప్పాజీ సభ్యులుగా ఉన్నారు. హైదరాబాద్, శిల్పకళావేదికలో అత్యంత వైభవంగా మే 5న ఈ వేడుక నిర్వహించనున్నారు. తమ్మారెడ్డి మాట్లాడుతూ, 'దశాధిక రంగాల్లో రాణించిన దాసరికి నివాళులు అర్పిస్తూ అభినవ దర్శకరత్న, అభినయ రత్న, నిర్మాణరత్న, పంపిణీరత్న, ప్రదర్శనారత్న, కథారత్న, సంభాషణారత్న, గీతరత్న, పాత్రికేయరత్న, సేవారత్న పురస్కారాలు ప్రదానం చేయనున్నాం. ఇతర అవార్డులను స్మాల్ అండ్ మీడియం బడ్జెట్ సినిమాల నుంచి ఎంపిక చేయనున్నాం' అని తెలిపారు.